
ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
శుక్రవారం 24 జనవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 292 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మావోయిస్టుల కుట్ర భగ్నం.. 50 కిలోల ఐఈడీ నిర్వీర్యం





# దావోస్ ధమాకా!

**మైత్రా ఎనర్జీ సోలార్ యూనిట్‌కి రూ.7,000 కోట్లు**
**ఉర్సా క్లస్టర్స్ ఏఐ డేటా సెంటర్‌కి రూ.5,000 కోట్లు**
**బ్లాక్ స్టోన్ డేటా సెంటర్‌కి రూ.4,500 కోట్లు**

**హైదరాబాద్, జనవరి 23 (అక్షరం న్యూస్):** దావోస్‌లో తెలంగాణ దుమ్మురేపింది! ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందం సరికొత్త రికార్డులు సృష్టించింది! రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఇప్పటి వరకూ ఎన్నడూ లేని విధంగా ప్రపంచ ఆర్థిక సదస్సులో ఈసారి ఏకంగా రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకుంది. వీటితో కొత్తగా 49,500 మందికి ఉద్యోగాలు రానున్నాయి! స్విట్జర్లాండ్‌లోని దావోసలో ప్రపంచ ఆర్థిక సదస్సుకు 'తెలంగాణ రైజింగ్' పేరుతో వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఇతర ఉన్నతాధికారుల బృందం ఊహించిన దానికంటే




ఎక్కువ పెట్టుబడులు సాధించింది. గత ఏడాది తొలిసారిగా దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి రూ.40,232




## రైతు దీక్షలో కేటీఆర్‌ను
# నిలదీయండి
### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**యాద్రాద్రి భువనగిరి, (అక్షరం న్యూస్)** : బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ రాష్ట్రం విధ్వంసమైందని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి బీఆర్ఎస్ నెట్టిందని, రైతు దీక్షలో కేటీఆర్‌ను నిలదీయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మెన్ల ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డు ను తాకట్టు పెట్టి కొంతమంది రైతులకు



## అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ప్రజలు
# ఐక్యంగా ఉండాలి
### నేతాజీ జయంతి సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ కీలక విజ్ఞప్తి..!



# ఆర్టీసీలో సమ్మె సైరన్!
**సమస్యల పరిష్కారానికి జేఏసీ నిర్ణయం**
**ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్**
**నేడు, రేపు నల్లబ్యాడ్జీలతో నిరసన**



## తెలంగాణ పోలీసుకు
# సరిలేరెవ్వరూ
### రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్



**మెదక్, (అక్షరం న్యూస్)** : ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణ పోలీసులు క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన వారని, శాంతిభద్రత పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్నారని డీజీపీ జితేందర్ అన్నారు. తెలంగాణ పోలీసులకు ఎవరూ సాటి లేరన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ పోలీసులు పనిచేస్తున్నారన్నారు. గురువారం డిస్ట్రిక్ట్ పోలీస్ ఆఫీస్ లో కవాతు ప్రాంగణం, సెల్యూట్ బేస్ ను ఆవిష్కరించడానికి మెదక్ జిల్లాకు విచ్చేశారు. అనంతరం సెల్యూట్ బేస్ ప్రాంగణాన్ని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

**డ్రగ్స్ నిర్మూలనకు చర్యలు%**

డ్రగ్స్ నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని డీజీపీ చెప్పారు. తెలంగాణ పోలీసు

## డైరెక్టర్ రామ్‌గోపాల్ వర్మకు
# జైలు శిక్ష

**హైదరాబాద్, జనవరి 23 (అక్షరం న్యూస్):** దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు బిగ్ షాక్ తగిలింది. ముంబైలోని అంధేరీ మేజిస్ట్రేట్ కోర్టు చెక్ బౌన్స్ కేసులో వర్మను దోషిగా తేలుస్తూ మూడు నెలల జైలు శిక్ష విధించింది. 2018లో మహేశ్ చంద్ర అనే వ్యక్తి ఫిర్యాదు చేయగా వర్మపై కేసు నమోదు అయింది. అప్పటి నుంచి ఒక్కసారి కూడా ఆర్జీవీ విచారణకు హాజరుకాలేదు. దీంతో ఆగ్రహించిన న్యాయస్థానం ఆయనకు నాన్ బెయిలబుల్ వారంట్ జారీ చేసింది. ఫిర్యాదుదారునికి 3 నెలల్లో రూ.3.72లక్షల పరిహారం ఇవ్వాలని, లేదంటే మరో 3 నెలల జైలు శిక్ష అనుభవించాలని సంచలన



# దావోస్ ధమాకా

కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. అప్పటితో పోలిస్తే ఈసారి నాలుగు రెట్లకు మించి పెట్టుబడులకు ఒప్పందాలు జరగడం విశేషం. "దావోస్ పర్యటనలో రూ.1.78 లక్షల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకున్నాం. వీటితో 49,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

ఇది 'బ్రాండ్ తెలంగాణ' సాధించిన అద్భుతమైన విజయం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. దావోస్‌లోనే గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు అంతర్జాతీయ కంపెనీలు ఎంత ఆసక్తిగా ఉన్నాయో వీటినిబట్టి అంచనా వేయవచ్చని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ ఒప్పందాలు సాధించడానికి శ్రమించిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇతర ఉన్నతాధికారులను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, యువతకు ఉద్యోగాల కల్పన కోసం చేసిన ఈ పర్యటన ఎంతో సంతృప్తిని కలిగించిందని చెప్పారు. గత ప్రభుత్వంలా కేవలం ఒప్పందాలు కుదుర్చుకోవడం వరకే తాము పరిమితం కాబోమని, కుదుర్చుకున్న ఒప్పందాలన్నీ కార్యరూపం దాల్చేంతవరకు ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. కాగా వారం రోజులుగా సింగపూర్, దావోస్ పర్యటనల్లో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం రాష్ట్రానికి తిరిగి పయనమైంది. శుక్రవారం ఉదయం హైదరాబాద్ చేరుకోనుంది. కాగా, తెలంగాణ బృందం చివరి రోజు గురువారం అనేక అంతర్జాతీయ కంపెనీలతో భారీ ఒప్పందాలు కుదుర్చుకుంది.

అమెజాన్ రూ.60 వేల కోట్ల పెట్టుబడులు

హైదరాబాద్‌లో రూ.60 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అమెజాన్ కంపెనీ అంగీకరించింది. డేటా సెంటర్లలో ఈ పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అమెజాన్ ఇప్పటికే నగరంలో మూడు డేటా సెంటర్లను నిర్మించింది. అవి ఇప్పటికే పనిచేస్తున్నాయి. విస్తరణలో భాగంగా మరిన్ని నెలకొల్పనుంది. దావోస్ ఆర్థిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతో అమెజాన్ వెబ్ సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైఖేల్ పుంఖే భేటీ అయ్యారు. దాదాపు రూ.60,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళికలను వివరించారు. హైదరాబాద్‌లోని తమ అమెజాన్ వెబ్ సర్వీసెస్ డేటా సెంటర్లను పెద్ద ఎత్తున విస్తరిస్తామని తెలిపారు. ఇందుకు అవసరమైన భూమిని కేటాయించాలని అభ్యర్థించింది. రాష్ట్ర ప్రభుత్వం అందుకు అంగీకరించింది. ఈ ఒప్పందంతో హైదరాబాద్ దేశంలో డేటా సెంటర్ల కేంద్రంగా తిరుగులేని గుర్తింపు సాధిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాగా, తెలంగాణలో 2030 నాటికి 4.4 బిలియన్ డాలర్ల పెట్టుబడులను పెడతామని అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఇప్పటికే ప్రకటించింది.

15 వేల కోట్లతో టిల్మాన్ గ్లోబల్స్ డేటా సెంటర్

హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్‌ను అభివృద్ధి చేసేందుకు టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ముందుకొచ్చింది. రూ.15 వేల కోట్ల పెట్టుబడులతో 300 మెగావాట్ల సామర్థ్యంతో దీనిని ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ప్రెసిడెంట్ సచిత్ అహూజాతో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా అహూజా మాట్లాడుతూ.. తెలంగాణలో ఉన్న మౌలిక సదుపాయాలు, దార్శనిక నాయకత్వం తమను ఆకట్టుకున్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామి కావడంపై సంతోషం వ్యక్తం చేశారు. అలాగే, అత్యాధునిక సోలార్ సెల్స్, మాడ్యూల్స్ తయారీ యూనిట్‌ను స్థాపించేందుకు మైత్రా ఎనర్జీ గ్రూప్ అనుబంధ కంపెనీ అక్షత్ గ్రీన్ టెక్ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఈ కంపెనీ రాష్ట్రంలో 6.9 గిగావాట్ల సోలార్ సెల్స్‌బీ 6.9 గిగావాట్ల సోలార్ మాడ్యూల్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రాజెక్టుపై రూ.7,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. తద్వారా, దాదాపు 2,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. స్థానికంగా మరింత మందికి ఉపాధి లభిస్తుంది. సదస్సులో తెలంగాణ రైజింగ్ ప్రతినిధుల సమక్షంలో అక్షత్ గ్రీన్ టెక్ (మైత్రా గ్రూప్) అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కంపెనీ తరఫున డైరెక్టర్ గిరీశ్ గెల్లి సమావేశానికి ప్రాతినిధ్యం వహించారు.

రూ.5 వేల కోట్లతో ఏఐ డేటా సెంటర్

అమెరికాకు చెందిన ఉర్సా క్లస్టర్స్ ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ హబ్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. కంపెనీ సీవోవో సతీశ్ అబ్బూరి, సీఆర్వో ఎరిక్ వార్నర్ దీనిపై సంతకం చేశారు. హైదరాబాద్‌లో 100మెగావాట్లతో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామని కంపెనీ సీఈవో పెందుర్తి అన్నారు. ఇందులో హైబ్రిడ్ ఏఐ చిప్‌లను ఉపయోగిస్తామని, ప్రాజెక్టుపై రూ.5000 కోట్లు వెచ్చిస్తామని ప్రకటించారు. డేటా సెంటర్ పెట్టుబడులు, మౌలిక సదుపాయాల్లో ప్రపంచ అగ్రగామి సంస్థ అయిన బ్లాక్ స్టోన్ హైదరాబాద్లో డేటా సెంటర్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది. 150 మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటుకు మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకు రూ.4,500కోట్ల పెట్టుబడి పెడుతుంది. ఇంధన సామర్థ్యం, శీతలీకరణ వ్యవస్థలు, సైబర్ భద్రతా ప్రొటోకాల్ అవసరాలకు సంబంధించి ఏఐ ఆధారిత సేవలను ఈ సెంటర్ అందిస్తుంది.

గోపనపల్లి విప్రో కొత్త క్యాంపస్

హైదరాబాద్‌లో తమ క్యాంప్‌సను విస్తరించనున్నట్లు విప్రో కంపెనీ ప్రకటించింది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని గోపనపల్లిలో కొత్తగా మరో ఐటీ సెంటర్ నెలకొల్పనుంది. దీంతో అదనంగా 5000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి. సదస్సులో సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబుతో విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ సమావేశమయ్యారు. అనంతరం కీలక ప్రకటన విడుదల చేశారు. కొత్త ఐటీ సెంటర్ రాబోయే రెండు మూడేండ్లలో పూర్తవుతుంది. విప్రోలాంటి పేరొందిన సంస్థలకు తగిన మద్దతు ఇచ్చేందుకు, వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కొత్త అవకాశాలు సృష్టించడానికి తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేయడం తమకు ఉత్సాహంగా ఉందని ప్రేమ్‌జీ అన్నారు. కాగా, స్కిల్స్ యూనివర్సిటీతోపాటు వివిధ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని మంత్రి శ్రీధర్ బాబు విప్రో కంపెనీని ఆహ్వానించారు.

రైతులకు సుహానా మసాలా శిక్షణ

సంగారెడ్డిలో ప్రస్తుతమున్న తమ ప్లాంట్ పక్కనే కొత్తగా ఎక్సలెన్స్ సెంటర్‌ను నెలకొల్పుతామని, ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా సుగంధ ద్రవ్యాల సాగులో విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తామని సుహానా సంస్థ ప్రకటించింది. సంస్థ డైరెక్టర్ ఆనంద్ చోర్దియా సదస్సులో మంత్రి శ్రీధర్ బాబుతో సమావేశమయ్యారు. రాబోయే రెండు మూడేండ్లలో ఈ సెంటర్ ద్వారా 25 వేల నుంచి 30 వేల మంది రైతులకు శిక్షణనిస్తామని, సుగంధ ద్రవ్యాల నాణ్యత మరియు వ్యవసాయ పద్ధతులను ఆధునీకరించే నైపుణ్యాలు అందిస్తామని తెలిపారు.

హైదరాబాద్‌లో ఎక్లాట్ హెల్త్ విస్తరణ

ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలో పేరొందిన ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ కంపెనీ రాష్ట్రంలో మరో ఆఫీసు ఏర్పాటు చేయనుంది. దాదాపు 800 మంది ఉద్యోగులకు సదుపాయముండేలా దీన్ని నెలకొల్పుతుంది. ఈ ఏడాది ఏప్రిల్‌నాటికే ఇది పని చేయడం ప్రారంభిస్తుంది. సదస్సులో మంత్రి శ్రీధర్‌బాబు, ఇతర అధికారులతో ఎక్లాట్ కంపెనీ సీఈవో కార్తీక్ పోల్సాని సమావేశమయ్యారు. రాష్ట్రంలో కార్యకలాపాలను విస్తరించనున్నట్లు ప్రకటించారు. వాషింగ్టన్ డీసీలో ప్రధాన కార్యాలయమున్న ఎక్లాట్ హెల్త్.. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 3,000 మందికిపైగా నిపుణులను నియమించింది.

ఇన్ఫోసిస్ విస్తరణతో 17 వేల ఉద్యోగాలు

ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ హైదరాబాద్‌లో తమ ఐటీ క్యాంప్‌సను విస్తరించనుంది. పోచారంలో ఉన్న క్యాంప్‌సలో అదనంగా 17 వేల ఉద్యోగాలు కల్పించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు అక్కడ సదుపాయాలను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. సదస్సులో ఇన్ఫోసిస్ సీఎఫవో జయేశ్ సంగ్రాజ్కా మంత్రి శ్రీధర్ బాబుతో సమావేశమయ్యారు. అనంతరం మొదటి దశలో రూ.750 కోట్ల పెట్టుబడితో కొత్త ఐటీ భవనాల నిర్మాణం చేపడతామని, వచ్చే రెండు మూడేండ్లలో దీని నిర్మాణం పూర్తవుతుందని ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రాజెక్టు దేశంలో ప్రముఖ ఐటీ గమ్యస్థానంగా తెలంగాణ ప్రతిష్ఠను మరింత పెంచుతుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇప్పటికే ఇన్ఫోసిస్ హైదరాబాద్ కార్యాలయాల్లో దాదాపు 35 వేల మంది ఉద్యోగులున్నారు.

కంపెనీ పరిశ్రమ పెట్టుబడుల విలువ

యూనీలివర్ ఆయిల్‌పామ్ శుద్ధి ప్రకటించలేదు

హెచ్‌సీఎల్ టెక్ కొత్త ఐటీ క్యాంపస్ ప్రకటించలేదు

అగిలిటీ వ్యవసాయ టెక్నాలజీ హబ్ 400

సిఫీ టెక్నాలజీస్ వరంగల్‌లో 200 మె.వా. డేటా సెంటర్ 10,000

స్కైరూట్ ఏరోస్పేస్ రాకెట్ల తయారీ, ప్రయోగ కేంద్రం 500

కంట్రోల్ ఎస్ 400 మె.వా. డేటా సెంటర్ 10,000

మేఘా ఇంజినీరింగ్ 1 గి.వా. ఎనర్జీ స్టోరేజ్, 15,000

2000 మె.వా. పంప్ స్టోరేజ్

ఫోనిక్స్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటీరియర్ డిజైనింగ్ 250

ఉర్సా క్లస్టర్స్ డేటా సెంటర్ 5,000

అమేజాన్ వెబ్ సర్వీసెస్ డేటా సెంటర్ల విస్తరణ 60,000

రామ్కీ గ్రూప్ డ్రై పోర్ట్, ఇండస్ట్రియల్ పార్క్ 5,000

ఇన్ఫోసిస్ పోచారంలో కొత్త ఐటీ క్యాంపస్ విస్తరణ ప్రకటించలేదు

విప్రో గోపనపల్లిలో కొత్త ఐటీ క్యాంపస్ విస్తరణ ప్రకటించలేదు

సుహానా మసాలా పసుపు పరిశోధన, అభివృద్ధి కేంద్రం ప్రకటించలేదు

సన్ పెట్రోకెమికల్స్ పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్ 45,500

జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ యూఏవీ మ్యానుఫ్యాక్చరింగ్ 800

జేసీకే గ్రూప్ డేటా సెంటర్ 4,500

తిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ డేటా సెంటర్ 15,000

మిత్రా ఎనర్జీ సోలార్ సెల్, మాడ్యూల్ యూనిట్ 7,000

ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ ఐటీ విస్తరణ ప్రకటించలేదు

# తెలంగాణ పోలీసుకు సరిలేరెవ్వరూ

పటిష్టంగా ఉందని, టెక్నాలజీని సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని కేసును త్వరితన ఛేదించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పోలీస్ శాఖ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని చెప్పారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీ సంఘటనలు జరిగిన 100కు డయల్ చేయాలన్నారు. అర్బన్ ఏరియాలో అయితే పోలీసులు పది నిమిషాలు సంఘటన స్థలానికి చేరుకుంటారని, గ్రామీణ ప్రాంతాల్లో అయితే 15 నిమిషాల్లో సంఘటనకు చేరుకుంటారన్నారు. పోలీస్ సేవలు ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు.పోలీస్ సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా తాను ఉన్నట్లు డీజీపీ చెప్పారు. పోలీసులకు సంబంధించిన ప్రతి విషయాన్ని ప్రభుత్వం దగ్గర తీసుకువెళ్తానన్నారు. సరెండర్ లీవులు బిల్లుల కోసం రూ.200 కోట్లను ప్రభుత్వం రిలీజ్ చేసినట్లు తెలిపారు. ఆరోగ్య భద్రతకోసం రూ. 75 కోట్లు విడుదలైనట్లు చెప్పారు. రాష్ట్రంలో 100 డయల్ సేవలందించేందుకు 2000 వాహనాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

# డైరెక్టర్ రామ్‌గోపాల్ వర్మకు జైలు శిక్ష

తీర్పు ఇచ్చింది. అయితే, దీనిపై వర్మ ఎలా రియాక్ట్ అవుతారో తెలియాల్సి ఉంది. గత ఏడేళ్లుగా ఈ కేసుపై కోర్టులో వాదనలు జరుగుతున్నా ఏనాడూ కోర్టుకు హాజరుకానీ ఆర్జీవీ ఈ తీర్పుపై ఎలా స్పందిస్తారోనని ఉత్కంఠ నెలకొంది.ఇదిలా ఉంటే, అటు ఏపీలోనూ వర్మపై కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్ లో పోస్టు చేశాడని టీడీపీ మండల కార్యదర్శి రామలింగం మద్దిపాడు పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనపై ఏడు సెక్షన్లతో పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, తనపై నమోదైన కేసు కొట్టేయాలని వర్మ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన న్యాయస్థానం ఆ పిటిషన్‌ను తిరస్కరించింది.

# మావోయిస్టుల కుట్ర భగ్నం.. 50 కిలోల ఐఈడీ నిర్వీర్యం

## కల్వర్ట్ కింద అమర్చిన నక్సల్స్ గుర్తించిన సీఆర్పీఎఫ్.. మరో బాంబుతో పేల్చివేత సుకుమాలో భారీ డంప్ స్వాధీనం

చర్ల/చింతూరు, జనవరి 23 : బీజాపూర్‌లోని ఓ రాష్ట్ర రహదారిపై భద్రతాబలగాలే టార్గెట్‌గా మావోయిస్టులు అమర్చిన భారీ ఐఈడీని సీఆర్పీఎఫ్ బాంబ్ స్క్వాడ్ నిర్వీర్యం చేసింది. పోలీసుల కథనం ప్రకారం.. మావోయిస్టులు ఆవపల్లి-బసగూడ రాష్ట్ర రహదారిలో తిమ్మాపూర్ దుర్గ ఆలయం సమీపంలో ఓ కల్వర్టు కింద రిమోట్ కంట్రోల్‌తో పేల్చేలా 50 కిలోల ఐఈడీని అమర్చారు. సీఆర్పీఎఫ్ 168వ బెటాలియన్‌కు చెందిన బాంబ్‌స్క్వాడ్ బృందం గురువారం ఉదయం ఈ విషయాన్ని గుర్తించింది. కల్వర్ట్ కింద కాంక్రీట్‌ను తొలగించి, ఓ బొరియగా మార్చి, అందులోనే ఐఈడీని అమర్చడంతో తొలగింపు సాధ్యం కాలేదని అధికారులు తెలిపారు. దాంతో.. మరో బాంబును పెట్టి.. ఆ ఐఈడీని పేల్చేసినట్లు తెలిపారు. దీని వల్ల కల్వర్ట్ దెబ్బతిన్నదని, మరమ్మతులు జరుగుతున్నాయని చెప్పారు. కాగా.. సుకుమా జిల్లా మెట్టగూడ-దూలేడ్ గుట్టల్లో మావోయిస్టులకు చెందిన భారీ డంప్ ను బలగాలు గుర్తించాయి. గ్యాస్ సిలిండర్లు, బీజీఎల్స్ తయారీ పరికరాలు, మందుపాతరలు, ఇతర పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు కోబ్రా, సీఆర్పీఎఫ్ బలగాలు వెల్లడించాయి.

# రైతు దీక్షలో కేటీఆర్‌ను నిలదీయండి

రైతు బంధు వేశారని చెప్పారు. పదేళ్లగా రేషన్ కార్డులు ఇవ్వలేని ప్రభుత్వం బీఆర్ఎస్ అని, ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్న కాంగ్రెస్ నిర్వహిస్తున్న గ్రామ సభలకు అడ్డుతగులుతుందన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. నల్గొండ లో జరిగే రైతు దీక్ష లో పదేళ్లలో రుణమాఫీ ఎందుకు చేయలేదో అని నిలదీయాలని రైతులకు పిలుపు నిచ్చారు.

ఎందుకు రైతు దీక్ష చేస్తారో చెప్పాలి

నల్లగొండ లో కేటీఆర్ ఎందుకు రైతు దీక్ష చేస్తారో చెప్పాలని%ా% రైతులకు రుణమాఫీ , రైతుల భరోసా , సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చినందుకా అని తుమ్మల నాగేశ్వరరావు ప్రశ్నించారు. రేషన్ లో దొడ్డు బియ్యం మాఫీయా ఉంది కాబట్టి ప్రజలకు సన్నబియ్యం అందిస్తున్నామని, విద్యార్థులకు హాస్టల్ లో సన్నబియ్యం తో భోజనం అందిస్తున్నామని చెప్పారు. చిల్లర రాజకీయాలతో బీఆర్ఎస్ పబ్బం గడుపుతోందన్నారు. జనవరి 26 నుంచి రైతులకు రైతు భరోసా ఇస్తున్నామని, దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి లక్ష కోట్ల పెట్టుబడులు తీసుకొస్తున్నారని చెప్పారు.ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మార్కెట్ చైర్మెన్ రేఖా బాబురావ్, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, తంగళ్లపల్లి రవికుమార్, బర్రె జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి చేయాలని చూస్తుంటే అడ్డుకుంటున్నారు: మంత్రి తుమ్మల ఆగ్రహం..

యాదాద్రి: తెలంగాణ రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలని చూస్తుంటే బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకుంటున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేని సిగ్గులేని నేతలు గ్రామసభలకు అడ్డుతగులుతున్నారని మంత్రి ఘాటుగా స్పందించారు. దీక్షలు, నిరసనల పేరుతో అడుగడుగునా అడ్డం పడుతున్నారని తుమ్మల ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పదేళ్ల విధ్వంస పాలనకు గురైన రాష్ట్రాన్ని ఆదుకునేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు. అందుకే తెలంగాణ రైతాంగాన్ని ఆదుకునేందుకు రుణమాఫీ చేసినట్లు చెప్పుకొచ్చారు.

ఎందుకు చేయలేదు..

అన్నదాతలకు మేలు చేస్తుంటే నల్లగొండలో రైతు దీక్ష చేస్తున్నారంటూ మంత్రి తుమ్మల నిప్పులు చెరిగారు. నల్లగొండ రైతు దీక్ష చేయాలని భావిస్తున్న బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు అధికారంలో ఉండి రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదని మంత్రి నిలదీశారు. జనవరి 26 నుంచి అన్నదాతలకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు మంత్రి తుమ్మల మరోసారి గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డును తాకట్టుపెట్టి కొంతమంది రైతులకు రైతు బంధు వేశారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో దొడ్డు బియ్యం మాఫియా ఉందని, అందుకే ప్రజలకు సన్నబియ్యం అందిస్తున్నట్లు చెప్పారు. దావోస్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రాష్ట్రానికి రూ.లక్ష కోట్ల పెట్టుబడులు తీసుకువస్తారని మంత్రి తుమ్మల ధీమా వ్యక్తం చేశారు.

మంత్రుల జోక్యం ఉండదు..

రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో మంత్రులుగా తమ జోక్యం ఉండదని, న్యాయంగా అర్హులైన వారందరికీ మంజూరు చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అధికారులు ప్రజాపాలన సభల్లో ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హులను గుర్తిస్తారని మంత్రి తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ 15వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమాన్ని పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం జరిగేలా సాఫ్‌వేర్ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రూ.2 లక్షలకు పైగా ఇంకా రుణమాఫీ కాని రైతులకు మార్చి నెలలో షెడ్యూల్ పెట్టి రుణమాఫీ చేస్తామని చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు అందరికీ ఉందని, ముందు సమస్యలను అధికారులు, తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజా సమస్యలు పరిష్కరించడం తన బాధ్యతంటూ మంత్రి పొన్నం చెప్పారు.

ఎందుకు చేయలేదు..
అన్నదాతలకు మేలు చేస్తుంటే నల్లగొండలో రైతు దీక్ష చేస్తున్నారంటూ మంత్రి తుమ్మల నిప్పులు చెరిగారు. నల్లగొండ రైతు దీక్ష చేయాలని భావిస్తున్న బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు అధికారంలో ఉండి రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదని మంత్రి నిలదీశారు. జనవరి 26 నుంచి అన్నదాతలకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు మంత్రి తుమ్మల మరోసారి గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డును తాకట్టుపెట్టి కొంతమంది రైతులకు రైతు బంధు వేశారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో దొడ్డు బియ్యం మాఫియా ఉందని, అందుకే ప్రజలకు సన్నబియ్యం అందిస్తున్నట్లు చెప్పారు. దావోస్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రాష్ట్రానికి రూ.లక్ష కోట్ల పెట్టుబడులు తీసుకువస్తారని మంత్రి తుమ్మల ధీమా వ్యక్తం చేశారు.
మంత్రుల జోక్యం ఉండదు..
రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో మంత్రులుగా తమ జోక్యం ఉండదని, న్యాయంగా అర్హులైన వారందరికీ మంజూరు చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అధికారులు ప్రజాపాలన సభల్లో ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హులను గుర్తిస్తారని మంత్రి తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ 15వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమాన్ని పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం జరిగేలా సాఫ్‌వేర్ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రూ.2 లక్షలకు పైగా ఇంకా రుణమాఫీ కాని రైతులకు మార్చి నెలలో షెడ్యూల్ పెట్టి రుణమాఫీ చేస్తామని చెప్పుకొచ్చారు.

## అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ప్రజలు

# ఐక్యంగా ఉండాలి

నేతాజీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్ నిర్వహిస్తున్నారు. సుభాస్ చంద్రబోస్ జయంతి సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ గురువారం(జనవరి 23) ఆయనకు నివాళు లర్పించారు. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ప్రజలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశాన్ని బలహీనపరిచేందుకు, ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు.

సుభాష్ చంద్రబోస్ జయంతిని దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్‌గా కూడా పిలుస్తారు. భారతదేశ స్వాతంత్ర్యానికి ముఖ్యమైన కృషి చేసిన సుభాష్ చంద్రబోస్ జీవితం, వారసత్వం వేడుకగా దీనిని జరుపుకుంటారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా, దేశం మొత్తం ఆయనను గౌరవప్రదంగా స్మరించుకుంటుంది. నేతాజీకి గౌరవపూర్వకంగా నివాళులర్పిస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు.

నేతాజీని స్మరించుకుంటూ ప్రధాన మంత్రి, "ఆయన ఎప్పుడూ సుఖవంతమైన జీవితంలో చిక్కుకోలేదు. అదేవిధంగా, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి మనమందరం మన సౌకర్యాల నుండి బయటపడాలి. ప్రపంచ స్థాయిలో మనల్ని మనం అత్యుత్తమంగా తీర్చిదిద్దుకోవాలి. దేశప్రజలు శ్రేష్ఠతను ఎన్నుకోవాలి. పాండిత్యంపై దృష్టి పెట్టాలి. దేశంలోని స్వరాజ్య సాధన కోసం బోస్ పూర్తిగా దృష్టి కేంద్రీకరించారని, ఇందుకోసం వివిధ వర్గాల ప్రజలు ఆయనతో ఐక్యమయ్యారని చెప్పారు. ఇప్పుడు మనం అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ఐక్యంగా ఉండాలని ప్రధాని మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. భారతదేశ ఐక్యత కోసం ప్రజలు బోస్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని నరేంద్ర మోదీ అన్నారు. దేశాన్ని నిర్వీర్యం చేసి ఐక్యతను విచ్ఛిన్నం చేయాలనుకునే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

తొలిసారిగా త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించిన నేల అండమాన్. ఇక్కడే తొలిసారి నేతాజీ త్రివర్ణ పతాకం ఎగరేశారని తెలిపారు ప్రధాని మోదీ. ఇవాళ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా..పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా అండమాన్ దీవులకు బోస్ పేరు పెట్టడం, ఇండియా గేట్ వద్ద ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, ఆయన జయంతిని 'పరాక్రమ్ దివస్'గా జరుపుకోవడం తదితర కార్యక్రమాలను ఆయన ప్రభుత్వ హయాంలో ప్రధాని ప్రస్తావించారు. భారతదేశ వారసత్వం గురించి బోస్ గర్వపడుతున్నారని ఆయన అన్నారు.

నేతాజీ జయంతి సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో వివిధ పాఠశాలలకు చెంది విద్యార్థులతో ప్రధాని మోదీ ముచ్చటించారు. నేతాజీ గొప్పతనం గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ నేతాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఓల్డ్ పార్లమెంట్ హౌస్ సెంట్రల్ హాల్‌లో వివిధ పాఠశాల విద్యార్థులతో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమై దేశ భవిష్యత్తు గురించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రధాని మోదీ విద్యార్థులతో సమావేశమైన 3.27 నిమిషాల వీడియోను కూడా పంచుకున్నారు.

# ఆర్టీసీలో సమ్మె సైరన్!

**హైదరాబాద్, జనవరి 23 (అక్షరం న్యూస్):**

తెలంగాణ ఆర్టీసీలో మరోసారి సమ్మె సైరన్ మోగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆర్టీసీ పరిరక్షణ, ఇతర సమస్యల పరిష్కారంపై కార్మికులు సమ్మెకు సిద్ధమవుతున్నారు. ఆర్టీసీలో విద్యుత్ బస్సుల్ని ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ శుక్ర, శనివారం కార్మికులు నల్ల బ్యాడ్జీలతో నిరసనకు దిగుతున్నారు. అప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన లేకపోతే ఆర్టీసీ యాజమాన్యానికి సోమవారం సమ్మె నోటీసులను ఇచ్చేందుకు ఆర్టీసీ జేఏసీ సన్నద్ధమవుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయకపోవడంపై కార్మికులు అసంతృప్తిగా ఉన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఇతర సమస్యలపై కూడా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడాన్ని వారు తప్పుపడుతున్నారు. కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణకు ఇటీవల కాలంలో ఆర్టీసీలో విద్యుత్ బస్సుల కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇప్పటికే రెండు డిపోలను విద్యుత్ బస్సులు సమకూరుస్తున్న సంస్థలకే అప్పగించే ప్రయత్నం చేస్తున్నారు.దీని వల్ల ఆర్టీసీ కార్మికుల్ని ఇతర డిపోలకు మారుస్తున్నారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రవేశ పెట్టిన తర్వాత ఆర్టీసీ ఉద్యోగులకు పనిభారం పెరిగిందని జేఏసీ నేతలు చెబుతున్నారు. పనిభారం, ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సమ్మె తప్ప మరో మార్గం కనిపించడం లేదని జేఏసీ నేతలు వెల్లడించారు. ఆర్టీసీ ఎండీకి సోమవారం మధ్యాహ్నం సమ్మె నోటీసులు ఇవ్వనున్న నేతలు సానుకూల నిర్ణయం రాకపోతే మార్చి మొదటి వారం నుంచి సమ్మెలోకి వెళ్లాలని భావిస్తున్నారు. "ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయలేదు. ఆర్టీసీ ఉద్యోగుల్ని ప్రభుత్వంలో విలీనం చేయాలి. ఈవీ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటుపరం చేయాలన్న ఆలోచన విరమించుకోవాలి. ప్రభుత్వానికి ఆర్టీసీపై ప్రేమ ఉంటే 5 వేల కోట్లు కేటాయించాలి. ఈవీ బస్సుల్ని స్వాగతిస్తున్నాం.. కానీ ప్రైవేటు సంస్థలకు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నాం. ఇవే అంశాలపై సోమవారం సమ్మె నోటీసు ఇస్తున్నాం" అని జేఏసీ చైర్మన్ వెంకన్న తెలిపారు. కాగా, కార్మికుల సమస్యలపై చర్చలు జరుపుతామని, ఆర్టీసీని ప్రైవేటు పరం చేయబోమని మంత్రి పొన్నం ప్రభాకర్ ఇదివరకే స్పష్టం చేశారు.




సీఎం, మంత్రితో మాట్లాడి సమస్యలు పరిష్కరించండి

కేకేకు ఎస్‌డబ్ల్యూయూ విజ్ఞప్తి

ఆర్టీసీ కార్మికుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కె.కేశవరావుకు టీజీఎస‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎస్‌డబ్ల్యూయూ) విజ్ఞప్తి చేసింది. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి తదితరులు గురువారం కేకేను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉపసంఘంలో కేకే సభ్యులుగా ఉన్నారు. దీంతో ఆయన్ను కలిసి ఆర్టీసీ కార్మికుల సమస్యలు వివరించి పరిష్కారానికి ప్రభుత్వంతో చర్చించాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి సహకారం అందిస్తానని కేకే భరోసా ఇచ్చారని రాజిరెడ్డి తెలిపారు.





# పాఠకుల మనసు దోచుకున్న అక్షరం తెలుగు దినపత్రిక

- ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
- అక్షరం తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం జిల్లా టౌన్/జనవరి.23/ అక్షరం న్యూస్**

అక్షరం తెలుగు దినపత్రిక అనది కాలంలోనే పాఠకుల మనసు దోచుకుందనీ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అక్షరం తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఖమ్మం జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన ఖమ్మం క్యాంపు కార్యాలయంలో అక్షరం తెలుగు దినపత్రిక చైర్మన్ అండ్ ఎడిటర్ ఎస్.కే. యాకూబ్ పాషా మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ..నిత్య నూతన కథనాలతో, ప్రజా సమస్యలే పరిష్కారం లక్ష్యంగా అక్షరం తెలుగు దినపత్రిక పనిచేయడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో అక్షరం దినపత్రిక మరింత అభివృద్ధి చెందలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తూళ్లూరి బ్రహ్మయ, తుంబూరు దయాకర్ రెడ్డి, అక్షరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫర్ ఎం.డి.ఫహీం, కల్లూరి సంపత్, యం చద్రపూరం మాజీ సర్పంచ్ బండ వెంకటేశ్వర్లు, జిడి.మహేష్ ఖమ్మం జిల్లా విలేకరులు తదితరులు పాల్గొన్నారు.





## ట్రైబల్ మ్యూజియం సందర్శనకు వచ్చే పర్యాటకులు అన్ని ఏర్పాట్లు చేయాలి

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / జనవరి 23/ అక్షరం న్యూస్ :**

ట్రైబల్ మ్యూజియం సందర్శనకు వచ్చే పర్యాటకులు బోటింగ్ మరియు చిన్నపిల్లలు ఆడుకునే క్రీడా స్థలాలలో విద్యుత్ కాంతులతో పాటు కూర్చోవడానికి బల్లలాంటివి ఏర్పాట్లు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు రాత్రి ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం సందర్శించి మ్యూజియంలో చిన్నపిల్లలకు ఏర్పాట్లు చేస్తున్న క్రీడా స్థలాలు మరియు బోటింగ్ కొరకు తయారు చేస్తున్న చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మ్యూజియం సందర్శనకు వచ్చే పర్యాటకులు తప్పనిసరిగా మ్యూజియంలోని పాతకాలపు కళాఖండాలను తిలకించిన చిన్నపిల్లలు ఆటలాడుకోవడానికి తప్పనిసరిగా ఉత్సాహం చూపెడతారని అలాగే బోటింగ్ చేయాలన్న సరదా కూడా ఉంటుందని దానికి తగ్గట్టు ఏర్పాట్లు ఫిబ్రవరి 5వ తారీఖు వరకు పూర్తి కావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గిరిజన వంటకాల కొరకు ఏర్పాటు చేసే స్థలాన్ని రేపటి వరకు శుభ్రం చేయాలని, పాతకాలపు ఇల్లు నిర్మించిన వాటిపై గిరిజనులకు సంబంధించిన బొమ్మలు అలాగే మ్యూజియం ముందు ఫౌంటెన్ నిర్మాణం చేపట్టాలని అన్నారు. పాతకాలపు ఇండ్ల పైన తప్పనిసరిగా పేర్లు రాయించాలని, స్వాగత ద్వారం పక్కన ఖాళీ స్థలంలో డిజైన్ గా ట్రైబల్ మ్యూజియం పేర్లు చెక్కించాలని, దాని ఎదురుగా ఉన్న ఖాళీ స్థలమును పార్కింగ్ స్థలం గా రెండు రోజుల్లో శుభ్రం చేయించాలని సంబంధిత ఏ ఈ కి ఆదేశించారు. మ్యూజియం అలంకరణ ఏర్పాట్లు విషయంలో సంబంధిత అధికారులు తమకు అప్పగించిన పనులను త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, టి ఎ శ్రీనివాస్,



జేడీఎం హరికృష్ణ, జి పి శ్రీనివాస్, మహేష్ మ్యూజియం నిర్వాహకుడు వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళన చెందవద్దు, అర్హులందరికీ పథకాలు వర్తిస్తాయి

### రుద్రంపూర్ ప్రజా పాలన గ్రామసభలో రజాక్ .

**భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం /జనవరి 22 /అక్షరం న్యూస్ –**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామం సభ గురువారం రుద్రంపూర్ గ్రామపంచాయతీలో నిర్వహించారు. ఈ గ్రామ సభలో కేజీమ్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని, ప్రజల సమస్యలు తెలుసుకుని వారితో మాట్లాడారు. గ్రామ సభలో అర్హత ఉండి అర్హుల జాబితాలో పేర్లు రాని ప్రజలు ఆందోళన చెందవద్దని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పథకాలు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. అర్హులై ఉండి డబల్ బెడ్ రూమ్, రేషన్ కార్డ్, ఆత్మీయ భరోసా, రైతు భరోసా జాబితాలో పేర్లు లేని వాళ్ళు మరల గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని రుద్రంపూర్ గ్రామపంచాయతీ ప్రజలకు తెలిపారు.

## దమ్మపేట మండల కేంద్రంలోని ముస్లిం ఖబరస్థాన్ ప్రహరీ గోడను శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారే..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం/ జనవరి 23 / అక్షరం న్యూస్ :-**

స్థానిక పురాతన ఖబరస్తాన్ ( ముస్లిం స్మశాన వాటిక) యొక్క ప్రహరీ గోడను అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుని అంతిమ ప్రాంతమైన ఈ ప్రదేశానికి తమ సొంత నిధులతో ప్రహరీ గోడ నిర్మించడానికి అవకాశం కల్పించిన దమ్మపేట మసీద్ కమిటీ చైర్మన్ షేక్ దస్తగిర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ దమ్మపేట మండల ముస్లిం సోదరులు తగు సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దమ్మపేట మజీద్ కమిటీ చైర్మన్ దస్తగిర్ పలు సందర్భాలలో తమ వద్దకు ప్రస్తావన తెచ్చారని ఈ విషయం గురించి తాను ప్రత్యేకంగా దమ్మపేట మండలంలోని ముస్లిం సోదరులకు తమ వంతు సహకారం అందించాలని భగవంతుని ఆశీస్సులతో నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రహరీ గోడకు తొలుత తమ సొంత నిధులలో 5 లక్షల రూపాయలు కేటాయించానని అనంతరం చైర్మన్ తెలిపిన విధానం ప్రకారం మరో లక్ష కలిపి ఆరు లక్షలు విడుదల చేస్తున్నానని,ఈ ప్రహరీ గోడ నిర్మాణ బాధ్యత దమ్మపేట మజీద్ కమిటీ చైర్మన్ దస్తగిర్ కు అప్పచెబుతున్నానని, భవిష్యత్తులో ముస్లిం సోదరులకు ఎటువంటి అవసరాలు ఉన్న నెరవేర్చటానికి తాను సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా దమ్మపేట మజీద్ కమిటీ చైర్మన్ షేక్ దస్తగిర్ మాట్లాడుతూ తాను చైర్మన్గా ఉన్నతరణంలో దమ్మపేట మసీదు యొక్క అభివృద్ధికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు, స్థానిక ముస్లిం కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తాను చైర్మన్ గా ఉండగా దమ్మపేట మసీదుకు అవసరమైన సదుపాయాలు, ఎన్నాళ్ళ నుంచో



ఎదురుచూస్తున్నటువంటి మౌలిక సదుపాయాలు సమకూరినందుకు , ఇందుకు సహకరించిన ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు, ప్రజా ప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జనవరి 23 /అక్షరం న్యూస్ :**

టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ మరియు సెక్రెటరీ డెక్క నరసింహారావు గగ్గురి బాలకృష్ణ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని పురస్కరించుకొని స్థానిక టీఎన్జీవోస్ భవన్ నందు వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రాన్ని సిద్ధించడానికి అనేకమంది అనేక విధాలుగా వారి ప్రాణ త్యాగాలు చేశారని, వారి త్యాగాలు ఫలితంగానే ఆ స్వాతంత్ర ఫలాలు నేడు భావిభారత పౌరులందరూ అనుభవిస్తున్నారని తెలుపుతూ, ఆజాద్ ఇందుపోజ్ సంస్థను స్థాపించి బ్రిటీష్ పై యుద్ధం చేసిన వీర యోధుడని, అట్టి మహానుభావుడిని ప్రతి ఒక్క భారతీయ పౌరుడు గుర్తుంచుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు, అపర్ణ లింగమూర్తి రవీందర్ అంజిబాబు హరి భాష అనిల్ హరీష్ తదితర ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## నీ ప్రాణాన్ని పణంగా పెట్టకు"

### "ఇతరుల ప్రాణాలను పణంగా పెట్టకు"

**సంగం వెంకట పుల్లయ్య మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్**

**రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం ఆర్ టి ఏ కార్యాలయం భద్రాచలం**




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 23/ అక్షరం న్యూస్ :**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా, రవాణా శాఖ భద్రాచలం యూనిట్ కార్యాలయం ఆవరణలో వాహనదారులు, డ్రైవర్లు, లెర్నింగ్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ కోసం వచ్చిన దరఖాస్తుదారుల కోసం సంగం వెంకట పుల్లయ్య మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చు. డ్రైవింగ్ సమయంలో ఓపిక లేకపోవడం లేదా చిన్నపాటి పొరపాటు.. తమ మరియు ఇతరుల ప్రాణాలకు గణనీయమైన ముప్పుగా మారుతుందని ఆవేదనతో తెలిపారు. అందరూ భద్రతా నియమాలు పాటించి, కుటుంబ సభ్యులకు ఆనందం పంచాలని, విషాదాన్ని నింపకూడదని కోరుతూ వివేకంగా డ్రైవింగ్ చేయాలని ముఖ్యంగా యువతకు సూచించారు.

డ్రైవర్ల బాధ్యతను గుర్తు చేస్తూ రోడ్డు ప్రమాదాలు నివారించడంలో తీసుకోవాల్సిన చర్యలు, పాటించాల్సిన సూత్రాలు సులభమైన పద్ధతిలో వివరించారు . నీ ప్రాణాన్ని పణంగా పెట్టకు, ఇతరుల ప్రాణాలను పణంగా పెట్టకు అనే సందేశంతో, రోడ్డు భద్రతపై స్పష్టమైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా మనందరం భద్రంగా ఉండగలమని, అవగాహన కార్యక్రమాల ద్వారా సమాజంలో మార్పు తీసుకురావడం ముఖ్యమని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది.పూర్తి అవగాహనతోనే భద్రత! ఎలాంటి అత్యవసర పరిస్థితులు లేకుండా సురక్షిత ప్రయాణం అందరి బాధ్యత.

## సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు ద్వారా గిరిజన మహిళలు జీవనోపాధిఆర్థిక వేసులు బాటు

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 23/ అక్షరం న్యూస్ : సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు ద్వారా గిరిజన మహిళలు జీవనోపాధి పెంపొందించుకొని ఆర్థిక వేసులు బాటు కల్పించుకొని జీవించడానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు తన ఛాంబర్ లో ఎం ఎస్ ఎం ఈ యూనిట్ పథకము ద్వారా జూలూరుపాడు మండలం జై జగదాంబ మేరమ్మ యాడి రెడీమేడ్ గవర్నమెంట్ మగ్గం కేంద్రం సొసైటీ సభ్యురాలు నాగమణికి రెండు లక్షల 12 వేల రూపాయల సబ్సిడీ క్రింద విడుదలైన చెక్కును అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 06 మంది మహిళలు సొసైటీ ఏర్పాటు చేసుకొని కుట్టు శిక్షణ తీసుకొని వివిధ రకాల డిజైనింగ్ లో కుటుంబాలలోని సభ్యులకు పనికివచ్చే బట్టలు ఎంబ్రాయిడరింగ్, జిగ్ జాగ్, మరియు కుట్లు, అల్లికలు డిజైనింగ్ మరియు మగ్గం ద్వారా బట్టలు తయారు చేసి చుట్టుపక్కల గ్రామాలలో అమ్మకాలు జరిపి జీవనోపాధి పెంపొందించుకోవడం అభినందించ దగ్గ విషయమని అన్నారు. ఈ పరిశ్రమ స్థాపించుకోవడానికి యూనిట్ కాస్ట్ 27లక్షల 70వేలని, 16 లక్షల 62 వేలు సబ్సిడీ లభించిందని, సెల్ఫ్ కంట్రిబ్యూషన్ 2,77,000 కట్టామని, మిగతాది బ్యాంకు ద్వారా రుణము తీసుకొని ఈ పరిశ్రమ స్థాపించుకున్నారని అన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఇంకెవరైనా గిరిజన మహిళలు మగ్గం వర్క్ లో శిక్షణ తీసుకోవడానికి ముందుకు వస్తే తప్పకుండా శిక్షణ అందించి తప్పనిసరిగా సొంతంగా ఎం ఎస్ ఎం ఈ యూనిట్ ద్వారా వారికి నచ్చిన పరిశ్రమలు స్థాపించుకోవడానికి సహకారం అందించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రసాభాసగా కొనసాగుతున్న ప్రజా పాలన గ్రామసభలు...

పెద్దపెల్లి జిల్లా/ ముత్తారం /జనవరి 23 / అక్షరం న్యూస్ :కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.ఈ నెల 26 నుంచి అమలు కానున్న పథకాలపై ముత్తారం, అడవి శ్రీరాంపూర్,కేశ నపల్లి, హరిపురం, మైదాబండ, మచ్చపేట, పారుపల్లి, ఖమ్మంపల్లి గ్రామ సభల్లో ఆరుగ్యారంటీల అమలుపై అధికారులను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. ప్రభుత్వ పథకాలకు లబ్దిదారుల ఎంపిక కోసం జరుగుతున్న గ్రామ సభలు గందరగోళం మధ్య కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ,లబ్దిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సభల్లో ప్రజలు,అధికారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంటున్నది.

ముత్తారం మండలంలోని ముత్తారం గ్రామపంచాయతీలో అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇంద్రమ్మ ఇల్లు రాలేదని అధికారులను ప్రజలు నిలదీశారు. రైతు భరోసాకు ఇంతవరకు జాడ లేదు అంటూ ఎంపీడీవో సురేష్ పై ప్రశ్నల వర్షం కురిపించారు.మార్పు కోసం కాంగ్రెస్ కు ఓటేస్తే మా బతులకును ఆగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిజమైన అర్హత కలిగిన లబ్దిదారులు పేర్లు జాబితాలో లేవ్వని గ్రామస్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కేశనపల్లి గ్రామంలో డిఆర్డిఓ కలిందిని మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో అర్హత కలిగిన కొంతమంది లబ్దిదారులు పేర్లు ఎంపిక చేసిన జాబితాలో రాలేదని మాదృష్టికి వచ్చిందని,పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎవ్వరు ఆందోళన పడదని తెలిపారు.



## గాంధీభవన్ ఘటన దాడిపై 'పొదెం'ఆగ్రహం..

అసలైన కాంగ్రెస్ యూత్ నేతలపై దాడులా
కాంగ్రెస్ నేత 'పొదెం' మండిపాటు
బాధితులకు అండగా 'పొదెం
దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు
నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి అమానుషం..పొదెం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 23 /అక్షరం న్యూస్ :**
హైదరాబాద్ గాంధీ భవన్ లో బుధవారం యూత్ కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం, ఘర్షణపై తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులను కొందరు కొట్టడం, దాడి చేయటం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలకు పాల్పడటం హేయనీయమైన చర్యని ఆయన దుయ్యబట్టారు. సమస్య ఏదైనా ఉంటే మాట్లాడుకోవాలి కానీ, దాడులకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. జిల్లా యూత్ కాంగ్రెస్ నేతలపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, దీనిపై పూర్తి విచారణ జరపాలని కోరుతూ 'పొదెం' బాధితులతో కలిసి పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలు మళ్లీ పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## సాయిబాబా కి ఘనంగా సహస్రఘట్టభిషేకం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 23/ అక్షరం న్యూస్ :**
జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా వారి మందిరంలో గురువారం నాడు బాబా వారికి భక్తులచే సహస్ర ఘట్టాభిషేకం ఒక వెయ్యి ఎనిమిది బిందెలతో చేశారు.ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి కోశాధికారి కుంచాల రమేష్ సభ్యులు గొర్ల వెంకటేశ్వరరావు మిగతా సభ్యులు మరియు భక్తులు కలిసి పవిత్ర గోదావరి నది నుండి 11 బిందెలతో నీరు తీసుకువచ్చి బాబా వారికి మొదటగా అభిషేకం చేశారు తదుపరి ఆ బిందెలతో వచ్చిన భక్తులందరి చేత మధ్యాహ్నం 12 గంటల వరకు ఒక 1008 బిందెల నీళ్లతో సహస్రఘటభిషేకాన్ని మరియు 108 లీటర్ల పాలతో ఘనంగా నిర్వహించారు.తదుపరి స్వర్ణ ఆభరణాలు ధరింప చేసి హారతి పాడారు. తెల్లం భీమయ్య ముత్తమ్మ వారి కుమార్తె సరోజిని 20వేల రూపాయలు అన్నదానానికి సమర్పించారు మిగతా భక్తుల విరాళాలు కూడా కలిపి మధ్యాహ్నం 800 మందికి అన్న ప్రసాదాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సర్కిల్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్ లో విజయం సాధించిన బిటీపిఎస్ జట్టు



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జనవరి.23/అక్షరం న్యూస్**
సర్కిల్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్ లో విజయం సాధించిన బిటీపిఎస్ జట్టును అభినందించిన జెన్కో థర్మల్ డైరెక్టర్ బి.లక్ష్మయ్య . కేతటీపిఎస్ పాల్వంచ నందు జరిగిన సర్కిల్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్ లో బిటిపిఎస్ జట్టు థర్మల్, హైడల్ స్టేషన్ జట్లు తలపడడ్డాయి. ఈ టోర్నమెంట్ లో తృతీయ బహుమతి సాధించిన బీటిపిఎస్ జట్టు ను జెన్కో థర్మల్ డైరెక్టర్ బి.లక్ష్మయ్య, కేటీపిఎస్ 5,6 దశల సి.ఈ ప్రభాకర్ , కేటీపిఎస్ 7వ దశ సి.ఈ వెంకటేశ్వర్లు , సిఈటిడి శ్రీనివాసరావు మరియు జెన్కో స్పోర్ట్స్ సెక్రటరీ లోహిత్, ఆనంద్, జట్టు కు బహుమతి ని అందజేశారు. ఈ టోర్నమెంట్ లో బిటీపిఎస్ స్పోర్ట్స్ సెక్రటరీ కే.నర్సింహా రావు జట్టు సభ్యులు, ఉదయ్ కుమార్ ,రవితేజ , విజయరామ్, సాజిద్, డి.రమేష్, నాగేశ్వరావు, ఘని, అమీర్, సతీష్ రెడ్డి విజయ్ తమ నైపుణ్యం ప్రదర్శించారు.

## పారదర్శకంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు

### ముదిరాజ్ కార్పొరేషన్ా చైర్మన్ా బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 23/ అక్షరం న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు పారదర్శకంగా సంక్షేమ ఫలాలను అందించేందుకు చొరవ చూపుతోందని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. గురువారం కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ శరత్ చంద్ర అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మేయర్ మద్దెల లతా ప్రేమ్ గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డిలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పకడ్బందీగా అర్హులకు సంక్షేమ పథకాలను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. గత పదేళ్ల కాలంలో ప్రజలకు పాలకులు ఒరగబెట్టిందేమీ లేదని అన్నారు. అందుకే కాంగ్రెస్కు ప్రజలు పట్టడం కట్టారని వివరించారు. ఇచ్చిన మాటను తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ ఫలాలను సంవత్సరంలోపే అందించేందుకు చర్యలు తీసుకుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సంతోషి రాజి రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, పుష్ప శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, మున్సిపల్ సిబ్బంది, హైదర్షాకోట్ గ్రామ ప్రజలు, పరిసర కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




## క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయి - సీతారాం ధూళిపాళ



**రంగారెడ్డి/రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 23/ అక్షరం న్యూస్ :**
క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని మణికొండ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పంచవటి కాలనీలో షటిల్ టోర్నమెంట్ ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఆరోగ్యకరమైన ఆలోచనలు నూతన నైపుణ్యాలకు దారితీస్తాయని వివరించారు. మొత్తం 11 మంది టీంలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్




**రంగారెడ్డి/రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 23/ అక్షరం న్యూస్ :**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఎస్టీ ఉద్యోగులు, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి సహకరిస్తామని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. గురువారం ఆయన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంను సందర్శించారు. అగ్రీ హబ్ వద్దకు చేరుకున్న హుస్సేన్కు ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. అనంతరం హుస్సేన్ నాయక్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో ఎస్టీ ఉద్యోగులు, విద్యార్థులతో సమావేశమయ్యారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. తాను ఈ మధ్యనే విశ్వవిద్యాలయం ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టానని ఆల్దాస్ జానయ్య వివరించారు. అలాగే తాను ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ మూడు నెలలో విశ్వవిద్యాలయంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. తాను ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టాక ఎస్టీ కమిషన్ సభ్యులు విశ్వవిద్యాలయాన్ని సందర్శించడం సంతోషదాయకమన్నారు. ఈ మధ్యనే విశ్వవిద్యాలయం వజ్రోత్సవ ఉత్సవాల్ని కూడా ఘనంగా నిర్వహించామన్నారు. బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల అంశాల్ని దశలవారీగా పరిష్కరించడానికి అన్ని చర్యలు చేపడుతున్నట్లు జానయ్య వివరించారు.

## ప్రజల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి

### ఎమ్మెల్యే విజయరమణా రావు




**ఓదెల/ పెద్దపల్లి జనవరి 23(అక్షరం న్యూస్)**
ఓదెల మండలని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాకొలనూరులో సింగిల్ విండో సొసైటీ ఏర్పాటుఓదెల ప్రభుత్వ ఆసుపత్రి 24 గంటల వైద్య సదుపాయం ...పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రన్ని పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను పట్టించుకోకుండా అధికారం నిర్వహించారు..సంవత్సర కాలంలోనే అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత దక్కింది..ఎమ్మెల్యే విజయరమణా రావు అన్నారుఓదెల మండలంలో గురువారం శానగొండ, ఓదెల, కనగర్తి,పోత్కపల్లి కొలనూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రైతు భరోసా, కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు అమలు కార్యక్రమంలో గ్రామ సభలకు ముఖ్యఅతిథిగా హాజరైనా శాసనసభ్యులు . చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ..
ప్రభుత్వం తలపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలు అమలులో అర్హులైన ప్రజలందరికీ న్యాయం జరుగుతున్నాయని ఎవరి వద్దకు పైరవీలకు వెళ్లవద్దని సంక్షేమ పథకాలు ఎవరికి డబ్బులు ఇచ్చినా తీసుకున్న తాను కచ్చితంగా చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వర్తిస్తుందని రేషన్ కార్డులు కచ్చితంగా వస్తాయని, ఆయన వినిపించారు. పోత్కపల్లిలో త్రాగినీటి సమస్యను తొందర్లోనే తీరుస్తానని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయుటకు తాను ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని సందర్భంగా పేర్కొన్నారు. మండలంలోని అతి ముఖ్య గ్రామమైన కొలనూరుకు తొందర్లోనే సింగిల్ విండో సొసైటీని ఏర్పాటు చేస్తానని మండలాల ఏర్పాటులో భాగంగా సమయం వచ్చినప్పుడు మండలం కోసం తప్పకుండా ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా కొలనూరు గ్రామస్తులకు వివరించారు. మండల కేంద్రం ఓదెలలో ప్రభుత్వ ఆసుపత్రిని 24 గంటల వైద్య సదుపాయం కోసం చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం నిక్కచ్చిగా వ్యవహరిస్తుందని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్యాలను ప్రజలు ఖండించాలని సందర్భంగా పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కణార్తి గ్రామ సభకు మండల ప్రత్యేక అధికారి జిల్లా పరిషత్ సీఈఓ నరేందర్ ,పెద్దపెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల సరూప, స్థానిక సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, తాసిల్దారు యాకన్న, ఎంపీడీవో తిరుపతి, ఎంపీఓ షబ్బీర్, భాష భాస్కర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి,బైరి రవి, చీకట్ల మొండయ్య పిట్టల రవికుమార్
ఆకుల మహేందర్, రెడ్డి రజినీకాంత్, రాహుల్,ఢిల్లీ శంకర్, గోపతి సది, బోడగుంట శంకర్,అంబాల కొమురయ్య, వంగ శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి లతోపాటు మండల ప్రభుత్వ యంత్రాంగం ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే ఘనంగా కొవ్వొత్తులతో నివాళి



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 23(అక్షరం న్యూస్)**
ఓదెల మండలం కొలనురు రైల్వే గేట్ వద్ద ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు బిరుదురాజ మల్లు ప్రథమ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు మాజీ ఎమ్మెల్యే మృతిని జీర్ణించుకోలేకపోతున్నామని రాజమల్లు మృతి తీరని లోటు అని ఆనాడు ఎంతోమంది బీసీలను రాజకీయంగా ఎదగడానికి ప్రోత్సహించిన నాయకుడని కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంచంమల్లయ్య రాష్ట్ర కార్యదర్శి కందులసదాశివ్, మాజీవార్డ్ నెంబర్ పల్లపు కొమురయ్య,బండారి చంద్రయ్య,కందుల అశోక్ పటేల్,, మాడిశెట్టిశంకరయ్య, కొంగర శంకరయ్య,వేల్పులకుమార్, యాదగిరి కుమార్, తదితరులుపాల్గొన్నారు

## ఎస్ఐ ని కలిసిన మాజీ సర్పంచులు



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 23(అక్షరం న్యూస్)**
పొత్కపల్లి పోలీస్ స్టేషన్ కి నూతనంగా వచ్చిన ఎస్ ఐ..రమేష్ గౌడ్ ని కలిసిన ఓదెల మండల తాజ మాజీ సర్పంచులు..నాయకులు..ఎస్ ఐ.కి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఇట్టి కార్యక్రమంలో జిలకుంటా మాజీ సర్పంచ్ పత్తి సమ్మిరెడ్డి కనగర్తి సర్పంచ్..దామోదర్ రెడ్డి .శనాగొండ సర్పంచ్..గుంటి శ్రీనివాస్.. బీమారపల్లి సర్పంచ్.రవి..ఉప్పారపల్లి సర్పంచ్ ఓదెలు.నాయకులు పుల్లూరి పృథ్వీరాజ్.. వెంకట్ రెడ్డి..రమేష్.నరేష్..ఎల్లయ. తదితరులు పాల్గొన్నారు

## ఎవరో చేసిన తప్పుకు మమ్మల్ని బాధ్యులు చేయొద్దు..

**సమాజంలో అందరూ సమానులే అందులో మేము ఒక భాగమే ..**
**మా జీవనోపాధి కోసమే భిక్షాటన చేస్తున్నాం..**
**ఎటువంటి ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం లేదు..**
**పోలీసుల వేధింపులు సరైంది కాదు ..**
**ఖమ్మం జిల్లా ట్రాన్స్ జెండర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు దోమల మేరీ**






**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 (అక్షరంన్యూస్)**
ఎవరో చేసిన తప్పుకు మమ్మల్ని బాధ్యులు చెయ్యొద్దని, సమాజంలో అందరితోపాటు మేము కూడా ఒక భాగమేనని, ట్రాన్స్ జెండర్స్ అయినంత మాత్రాన చులకనగా, అవమానకరంగా బాధించడం సరైనది కాదని, కొందరు పోలీసు అధికారులు తమను నేరస్తులుగా ముద్ర వేసి ప్రతి అంశానికి వేధించడం మానుకోవాలని ఖమ్మం జిల్లా ట్రాన్స్ జెండర్స్ జిల్లా అధ్యక్షురాలు దోమల మేరి ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దోమల మేరీ మాట్లాడుతూ.. మా జీవనోపాధి కోసం భిక్షాటన చేసుకుంటూ జీవించే వ్యక్తులమే తప్ప దొంగతనాలకు , ఇతర ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి ప్రోత్సహించే వ్యక్తులము కాదని, ఎక్కడ ఏ తప్పు జరిగిన దానికి మమ్మల్ని బాధ్యులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ఎందుకంటే సమాజంలో మేము తేలికగా , చులకనగా కనిపించే వ్యక్తులుగా ఉన్నామని ప్రతి అంశానికి మమ్మల్ని బాధ్యుల్ని చేయటం మంచిది కాదని అన్నారు.

ఎలాగో కుటుంబాలకు సమాజానికి దూరమై బ్రతుకుతున్నాం . ఇప్పుడే సమాజంలో మేము గుర్తించబడుతున్నాం మా జీవితాలను చీకట్లోకి నెట్టకుండా కాపాడాలని విలేకరుల సమావేశంలో వేడుకున్నారు. ఎక్కడ ఏదైనా సంఘటన జరిగిన దానికి హిజ్రాలను బాధ్యులుగా చూస్తున్నారని, వాయిస్ తేడాగా ఉందని భావించి దానికి ట్రాన్స్ జెండర్స్ పై నేరాన్ని మోపడం ఎంతవరకు సమంజసమని, నేరస్తులను గుర్తించే బాధ్యత పోలీసు యంత్రాంగం పై ఉందని, అనేక కేసులలో మేమే నేరస్తులను గుర్తించి పోలీసులకు అప్పగించిన సంఘటనలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. ఫంక్షన్లో ఉండగా ఓ పోలీస్ అధికారి తన పట్ల ఆ మర్యాదగా ప్రవర్తించారని, ఫంక్షన్ జరుగుతుండగా అందరి సమక్షంలో ఓ పోలీస్ అధికారి ప్రవర్తించిన తీరు సరైంది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మేము కూడా ఒక భాగమేనని మమ్మల్ని గుర్తించి గౌరవించాలని ప్రాధేయపడ్డారు.ఈ విలేకర్ల సమావేశంలో ట్రాన్స్ జెండర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ సోనీ ,
ఈసీ నెంబర్స్ ఆర్ మాధురి , రూప , నాగమణి తదితరులు పాల్గొన్నారు .

## సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి...

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు :-

ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా 23 (అక్షరంన్యూస్)

సిపిఎం రాష్ట్ర మహాసభను పురస్కరించుకొని దాచా పురం గ్రామంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లాలో జరుగు సిపిఎం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడమైనది. ఈ సందర్భంగా ఫండ్ క్యాంపెయిన్ చేయనైనది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలని కోరారు, ప్రజా పాలన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలలో ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో అర్హులైన వారి పేర్లు లేవని, జాబితా కోసం చేసిన సర్వే తప్పులు తడక్కగా ఉందని అన్నారు. ప్రభుత్వం అర్హులైన పేదలను గుర్తించి జాబితాలో వారి పేర్లు చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు తోట నాగేశ్వరరావు, మాగంటి తిరుమలరావు, బాణాల వెంకట్రావమ్మ, కారుమంచి జయరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# నేటి నుండి శ్రీ సత్య సాయి వేద

## పాఠశాల నందు దేవతా కళ్యాణ మహోత్సవములు...





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 24 (అక్షరంన్యూస్)**

శ్రీ సీతారామ కళ్యాణముశ్రీ సువర్చ లా హనుమత్ కళ్యాణము.శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణమువైరా లోని శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య ఆశీసులతో శ్రీ సత్యసాయి వేద పాఠశాల నందు జనవరి 24.25 .26 .తేదీలలో శుక్ర శని ఆదివారాల్లో ప్రతిరోజు దంపతులచే దేవతా కళ్యాణ మహోత్సవములు నిర్వహిస్తున్నామని శ్రీ సత్య సాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షులు పి వెంకట్రావు తెలియజేశారు పరిపూర్ణ మహావతార భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 391 కార్యక్రమం పురస్కరించుకొని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు సమాజం స్థాపించినప్పటి నుండి నేటి వరకు ఫల రహితముగా దేశమంతా భక్తి ప్రచారం చేస్తున్నదని క్రోధి నామ సంవత్సరం పుష్య బహుళ దశమి ఏకాదశి ద్వాదశి వరకు త్రి రాత్ర దీక్షతో ఈ కార్యక్రమాలు జరుపుతున్నామని అన్నారు 24వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు సమస్త భక్త సమావేశ రూపక గ్రామోత్సవము భగవాన్ మందిర ప్రవేశము విఘ్నేశ్వర పూజ పుణ్యావాచనము దీక్ష వస్త్రములు కలిస స్థాపన అఖండ దీపారాధన మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకములు సుందరకాండ పారాయణం సూర్య నమస్కారములు లింగార్చన వేద పారాయణం హనుమత్ మహా మంత్ర స్థానం గో పూజలు మొదలగు కార్యక్రమాలు ఉంటాయని వేద పాఠశాల వేద పండితులు దుబ్బాక కుమార శర్మ ప్రధాన అర్చకులు దమ్మాలపాటి సుధాకర్ వివరించారు ఉదయం 10 గంటలనుండి 12 గంటల వరకు శ్రీ సీతారామ కళ్యాణం భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారు సృష్టించి ఇచ్చిన దివ్య మంగళ సూత్రం చేత కళ్యాణమునకు కూర్చున్న దంపతులచే దేవతా కళ్యాణం జరుపుతున్నామని తెలిపారు సాయంత్రం ఐదు గంటల నుండి 8 గంటల వరకు హరికథా కాలక్షేపం రాత్రి 8 గంటల 15 నిమిషాలకు మంత్రపుష్పము మంగళహారతి నివేదన ఉంటుందని 25వ తారీకు శనివారం ఉదయం 5 గంటల నుండి 6 గంటల వరకు ప్రభాత సేవ వేద పారాయణం తరంగములు సుందరకాండ పారాయణం సూర్య నమస్కారాలు ఉదయం 10 గంటలనుండి 12 గంటల వరకు సువర్చల హనుమత్ కళ్యాణము సాయంత్రం ఐదు గంటల నుండి 8 గంటల వరకు సంగీత కచేరి హరికథా కాలక్షేపం రాత్రి 8 గంటలకు 15 నిమిషాలకు దర్బారు సేవా చతుర్వేద స్వస్తి మంగళహారతి 16 తారీకు ఆదివారం 10 గంటల నుండి 12 గంటల వరకు శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణం ఐదు గంటల నుండి 8 గంటల వరకు మంగళ హారతులు దర్బారు సేవలు ఉంటాయని తెలిపారు అదే విధంగా ప్రతి నిత్యము శ్రీ హనుమత్ మంత్ర బీజ సంపుటితో శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రీతియగు గంగా సింధూరం చేత పూజలు ఉంటాయని అర్చకులు తెలిపారు దేవత కళ్యాణ మహోత్సవంలో పాల్గొనదలిచిన దంపతులు తమ గోత్రనామాలను తెలియపరచాలని కార్యనిర్వాహక సభ్యులు జిల్లా సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు డి సుధాకర్ రావు కన్వీనర్ సిహెచ్ శేషశకుమార్ తెలిపారు శ్రీ సనాతన భాగవత భక్త సమాజం వారిచే కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని పర్యవేక్షకులుగా సత్య సాయి సేవ సమితి కమిటీ సభ్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ చింతోజు నాగేశ్వరరావు కన్యధారి అనుమాయమ్మ జిల్లా సేవాదళ్ సమన్వయకర్తలు సమితి కన్వీనర్లు సమన్వయకర్తలు సత్య సాయి సేవా సంస్థలు సభ్యులు పాల్గొంటారని తెలిపారు కావున భక్తులెల్లరు దేవత కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదం స్వీకరించి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య అనుగ్రహం ఆశీస్సులకు పాత్రులు కాగలరని తెలిపారు.

## ఇద్దరు బాధితులకు ఎల్ఓసి అందించిన మంత్రి పొంగులేటి..





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఇద్దరికీ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎల్ఓసి లను గురువారం అందజేశారు. ఖమ్మం రూరల్ మండలం కొండాపురం గ్రామానికి చెందిన పీ. భద్రయ్య కి రూ. మూడు లక్షల, కూసుమంచి మండలం నర్సింహుల గూడెం గ్రామానికి చెందిన కే. ఉప్పమ్మకు రూ. రెండున్నర లక్షల ఎల్ఓసిని ఆయా గ్రామాల నాయకుల సమక్షంలో తన క్యాంపు కార్యాలయంలో మంత్రి అందించారు.

## ప్రతి విద్యార్థికి అపార్ ఐడీ తప్పనిసరి మండలంలో అపార్ వర్క్ షాప్ ను ప్రారంభించిన మండల విద్యాధికారి.. ఎస్ మహేష్



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 23 అక్షరం న్యూస్:**

దేశ పౌరులకు ఆధార్ కార్డు ఏవిధంగా ఉంటుందో, ప్రతి విద్యార్థికి అపార్(అటోమెటేడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రి) ఐడీ తప్పనిసరిగా ఉండాలని మండల విద్యాధికారి ఎస్ మహేష్ అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని , ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన అపార్ వర్క్ షాప్ ను గురు వారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ అపార్ ఐడీ ద్వారా విద్యార్థుల డేటా నిర్వహణలో పారదర్శకతను పెంచడమే కాకుండా, విద్యా డేటాను ఒకేచోట నిల్వ చేస్తుందన్నారు. ప్రతి విద్యార్థికి ప్రత్యేక గుర్తింపు ఐడీ ఉండే విధంగా అన్ని పాఠశాలలు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇది పాఠశాలల నిర్వహణను సులభతరం చేయడంతో పాటు, విద్యార్థులకు భవిష్యత్ అవసరాలను అందించడంలో సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కో- ఆర్డినేటర్ జాలిగం రమేష్ , సీసీఓ సుంకరి రమేష్ , మరియు ప్రైవేట్ పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు .

## టీఎన్జీవోస్ నూతన కార్యవర్గానికి మంత్రి పొంగులేటి అభినందనలు..



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ నూతనంగా ఏర్పాటయిన సందర్భంగా గురువారం నూతన కార్యవర్గంతెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారిని మంత్రి పొంగులేటి అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు ఈ ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచడానికి ఉద్యోగుల సహకారం అవసరం అని తెలిపారు. వారికి రావలసిన పెండింగ్ బకాయిలు త్వరలోనే ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారంలో తన వంతు సహకారం టీఎన్జీవోస్ యూనియన్ కి ఉంటుందని తెలిపారు. వారు త్వరలో ఏర్పాటు చేసే స్టాండింగ్ కౌన్సిల్ సమావేశానికి తప్పకుండా హాజరై ఉద్యోగుల సమస్యలు తెలుసుకుంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, ట్రెజరర్వల్లపు వెంకన్న , సహాధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, జడ్.ఎస్. జైపాల్ విజయ్ కుమార్, గంగవరపు బాలకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్, కరణ్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ విమెన్ లలితకుమారి, జాయింట్ సెక్రటరీ లు తాళ్లూరి శ్రీకాంత్, బూస చంద్ర శేఖర్, ఏలూరి హరికృష్ణ కోనార్, యాకూబ్ పాషా , జాయింట్ సెక్రటరీ విమెన్ శీలం రాధిక రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధా కృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీ యర్రమల శ్రీనివాస్ , నెల్లూరి విజయ ఖమ్మం నగర శాఖ కమిటీ అధ్యక్షులు రమణా యాదవ్, శంకర్, నెల్లూరి రవి, పవన్, ప్రవీణ్ ముఖిత్ , మన్మదరావు, ఖమ్మం రూరల్ యూనిట్ అధ్యక్షులు సైదులు, కార్యదర్శి లింగమూర్తి, రఘునాథపాలెం యూనిట్ అధ్యక్షులు వీరయ్య , రుక్మారావు మన్మధరావు, రాజ్ కుమార్, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభల్లో చదివే జాబితా తుది జాబితా కాదు...

**జాబితాలో ఉంటే ఉన్నట్లు.... లేకపోతే రానట్లు కాదు -అర్హత ఉండి పేరు రాకపోతే మళ్ళీ దరఖాస్తు చేయండి..**

**వాటి ఆధారంగానే ఫైనల్ లిస్ట్ విడుదల చేస్తాం.. పేదవాళ్లలో బహు పేద వాళ్ళకి మొదటి ప్రాధాన్యత...**

**ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షం ఓర్వలేక పోతుంది.ఇలాగే చేస్తే బీఆర్ఎస్ కు రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవ్..**

**తిరుమలాయపాలెం మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 (అక్షరంన్యూస్)**

తిరుమలాయపాలెం :గ్రామసభల్లో చదివే జాబితా తుది జాబితా కాదని... ఈ నెల 26 నుంచి అమలు కాబోతున్న నాలుగు పథకాల జాబితాలో పేర్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని జాబితాలో పేరు ఉంటే ఉన్నట్లు.... లేకపోతే రానట్లు కాదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తిరుమలాయపాలెం మండలంలో కేశవాపురం, తిప్పారెడ్డి గూడెం, జల్లెపల్లి, హైదరసాయిపేట, పడమటి తండా, జోగులపాడు, చంద్రు తండా, మహ్మదపురం తదితర గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడారు. పేదవాళ్ళల్లో బహు పేదవాళ్ళకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇలా ఏ పథకం అయినా అర్హత ఉన్న వారికే అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జరిగే గ్రామ సభల్లో ప్రకటించే జాబితాలో అర్హత ఉండి పేరు రాకపోతే ఆ గ్రామ సభల్లోనే మళ్ళీ తెల్ల కాగితం పైన దరఖాస్తులు రాసి ఇచ్చినా వాటి ఆధారంగా అర్హులను ఎంపిక చేస్తామని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోనే కాదు.... రాష్ట్రం అంతా ఇదే పద్ధతి అవలంభించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలను ప్రకటించే క్రమంలో కొన్ని పొరపాట్లు దొర్లిన మాటలు వాస్తవమేనని వాటిని సవరించేందుకే మళ్ళీ గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇది నిరంతర ప్రక్రియ అని విడతల వారీగా ప్రజా ప్రభుత్వంలో ప్రతీ పేదవానికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రతిపక్షం కావాలనే అనవసర రాద్ధాంతాలు సృష్టించుతుందని పేర్కొన్నారు. పేదవాడికి మంచి చేసే ప్రభుత్వాన్ని విమర్శించడం తగదన్నారు. ప్రతిపక్షాల ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా ఒక పేదవాడికి కూడా న్యాయం చేయలేకపోయిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు ప్రజా ప్రభుత్వం చేస్తుంటే చూసి ఓర్వలేక అవాకులు చవాకులు పేలుస్తుందన్నారు. ఇలాగే చేస్తే రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. ఈ పర్యటనలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, రామసహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, బెల్లం శీను, మంగీలాల్, కొప్పుల అశోక్, రామసహాయం అరవింద్ రెడ్డి, నరేందర్ రెడ్డి, పోట్ల కిరణ్, జడల నగేష్ గౌడ్, అంబేద్కర్, సుధాకర్ రెడ్డి, రాం రెడ్డి, ఉన్నం రాజశేఖర్, చీమ్లా తదితరులు ఉన్నారు.







## రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన జర్నలిస్ట్ కు చేయూత

### రూ.30,300, నిత్యావసర సరుకులు అందజేత



**పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం జనవరి 23 అక్షరం న్యూస్**

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మనం దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బండెల రాజశేఖర్ తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలో పరిశీలించిన వైద్య బృందం పరిస్థితి చేజారకుండ ఉండటానికి రాజశేఖర్ కుడి కాలును తొలగించారు.నిరుపేద కుటుంబానికి చెందిన రాజశేఖర్ కుటుంబానికి చేయూతనందించేందుకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సేకరించిన విరాళాలు రూ.30,300,అలాగే నిత్యావసర సరుకులను గురువారం క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు చింతకింది చంద్రమౌళి,నారాయణదాసు అశోక్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్నరాతుపల్లిలో రాజశేఖర్ ను పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.పెగడపల్లి సన్ షైన్ స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ నిత్యావసర సరుకులు అందజేశారు.చేయూతనందించేందుకు సహృదయంతో ముందుకు వచ్చిన జర్నలిస్ట్ లకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలిపారు.ఇంకా దాతలెవరైనా ఉంటే రాజశేఖర్ కు అండగా ఉండటానికి ముందుకు రావాలని, నేరుగా రాజ శేఖర్ సెల్ నెంబరులో 9490099402 సంప్రదించాలని కోరారు.కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సలహాదారు కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి,కోశాధికారి బెజ్జంకి నరేష్, ఉపాధ్యక్షులు పోగుల విజయ్ కుమార్,వీరమల్ల విద్యాసాగర్ రావు,కార్య వర్గ సభ్యులు జిలకర రమేష్,సభ్యులు నసీర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యత ప్రకారమే అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మూడవ రోజు కూడా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో వార్డు సభలు కోలాహలంగా జరిగాయి. అర్హులకు తమ పేర్లు వచ్చాయో లేదో అని ఆయా వార్డుల్లో ఏర్పాటు చేసిన సెంటర్లలో ఎక్కువగా మహిళలు వచ్చి చూసుకుంటున్నారు. తమ పేర్లు లేని వాళ్ళు మాత్రం మరో దరఖాస్తు ఇవ్వడానికి జిరాక్స్ సెంటర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. ఆయా డివిజన్లలో ఉన్న కిరణ షాపుల్లో జిరాక్స్ సెంటర్లు ప్రభుత్వ పథకాల దరఖాస్తుల అమ్మకాల్లో బిజీగా మారిపోయారు. ఆయా డివిజన్ల. కాంగ్రెస్ నాయకులు సభల్లో ప్రముఖంగా కనిపిస్తూ వేదికల మీద ఆసీనులై జాబితాలో పేర్లను చూస్తూ ప్రజలకు వివరిస్తున్నారు. కార్పొరేటర్లు కూడా సెంటర్లో ప్రధానంగా కనిపిస్తున్నారు. నరాషాలపల్లి లో జరిగిన ఐదవ డివిజన్ గ్రామ సభలో. ఎమ్మార్వో కుమారస్వామి కార్పొరేటర్ కృష్ణవేణి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అసిఫ్ పాష అబ్దుల్లా వెంగళబాబు విజయ్ గౌడ్ ఎస్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.ప్రాధాన్యతా ప్రకారం అర్హుల%శీ%దరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరుగుతుందని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. గురువారం 30 వ డివిజన్ సీతా నగర్ లో నిర్వహించిన వార్డు సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ది పొందుతారని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కొత్త ఆహార భద్రతా కార్డులు ఈ నెల 26 నుండి పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ వార్డు సభలో రామగుండం మండల తహశీల్దార్ కుమార స్వామి , నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాయలి%శీ%గు , ఎ ఇ . మీర్ , సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా గురువారం 5, 10, 15, 20, 25, 29, 30 35, 40, 45, 50 డివిజన్ లలో వార్డు సభలు జరిగాయి.

## లిఎన్టిపిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం చర్యలు తీసుకోవాలి

### -సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) కార్యవర్గ సమావేశం గురువారం కామ్రేడ్ ఈ భూమయ్య అధ్యక్షతన ఎన్టిపిసి సిఐటియు ఆఫీసులో జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించడంలో ఎన్టిపిసి యాజమాన్యం నిర్లక్ష్యాన్ని వీడి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 5న దేశవ్యాప్త నిరసనను పాటించాలని, అన్ని కార్మిక సంఘాలు కలిసి పిలుపునిచ్చాయని, ఈ కార్యక్రమంలో ఎన్ టి పి సి ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం యూనియన్ కార్యక్రమాలు, నిర్మాణం పై చర్చించి అనేక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఎన్టిపిసి ఉద్యోగులకు సంబంధించిన ప్లాంటు సమస్యలు మరియు టౌన్షిప్ లోని స్థానిక సమస్యలపై రిప్రెజెంటేషన్ ఇవ్వాలని, ప్రమోషన్ పాలసీ, సిడిపి (కెరియర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం), ఫాస్ట్ ట్రాక్ ప్రమోషన్స్, డబ్ల్యూ0, డబ్ల్యూ1లలో చేరిన వారికి పదవీ విరమణ అనంతరము వర్తించే వైద్య సౌకర్యం సంబంధించిన పి ఆర్ ఎం ఎస్ స్కీం వర్తింపు వంటి పాలసీ సమస్యలపై కార్పొరేట్ సెంటర్ కు మరియు ఎన్బిసి లీడర్లకి రిప్రజెంటేషన్ ఇవ్వాలని, ఢిల్లీకి వెళ్ళి,సిఐటియు సెంట్రల్ ఎన్బిసి లీడర్ కామ్రేడ్ స్వదేశ్ దేవరాయ దృష్టికి తీసుకువెళ్లాలని నిర్ణయించారు.యూనియన్ కి నమ్మకద్రోహం చేసి, యూనియన్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నరని రామంచి సాంబయ్య, రాచపల్లి సంపత్, సిహెచ్. శంకర్లను ఎన్టిపిసి యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నుంచి బహిష్కరిస్తున్నట్టుగా ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎన్, బిక్షపతి, సిఐటియు జిల్లా కోశాధికారి యం రామాచారి, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈ. భూమయ్య, ఉపాధ్యక్షులు బి. సారయ్య, ప్రధాన కార్యదర్శి . రాజేశ్వర్, కోశాధికారి జి.బిక్షపతి పాల్గొన్నారు

## గోలివాడ ప్రదీప్ కుమార్ కు విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు

- ఆవిష్కరణల్లో వినూత్న ఐడియాలు
- ఆకట్టుకున్న వాటర్ సైకిల్ ఆవిష్కరణ
- అవార్డుకు ఎంపిక చేసిన టీజీఐసీ సంస్థ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 23 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలంలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన గోలివాడ ప్రదీప్ కుమార్ గంగపుత్ర యువకుడు విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు -2025కు ఎంపికయ్యారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఇన్నోవేషన్ సెల్(టీజీఐసి) ద్వారా ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రాంతాల నుండి వచ్చిన యువకులను ప్రోత్సహిస్తోంది. ప్రజలకు ఉపయోగపడే వస్తువులను కొత్తగా ఆవిష్కరణ చేసిన యువతకు ఈ ఏడాది విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు-2025లను ఇస్తోంది. ఈ అవార్డుకు రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలంలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన గోలివాడ ప్రదీప్ కుమార్ గంగపుత్ర ఎన్నికయ్యాడు. వినూత్నంగా ఆకట్టుకునే వాటర్ సైకిల్ ను తయారు చేశాడు. పర్యాటక రంగానికి, మత్స్యకారులకు, ప్రజల ఆరోగ్యం కోసం ఈ ఆవిష్కరణ ఉపయోగపడుతుందని టీజీఐసి గుర్తించింది. వాటర్ సైకిల్ ఆవిష్కరణకు శ్రీకారం చుట్టిన గోలివాడ ప్రదీప్ కుమార్ గంగపుత్రను అభినందించిన టీజీఐసి, విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు-2025కు ప్రదీప్ కుమార్ ను ఎంపిక చేసిందని ఎల్లంపల్లి గ్రామకార్యదర్శి సాగర్ తెలిపారు. జనవరి 26న అవార్డు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. గోలివాడ ప్రదీప్ కుమార్ గంగపుత్ర ఈ అవార్డు గెలుచుకోవడం పై ఎల్లంపల్లి మాజీ సర్పంచ్ గుమ్ముల రవిందర్, గ్రామస్తులు ధర్మాజీ శ్రీనివాస్, ధర్మాజీ కుమార్, గుమ్ముల శ్రీకాంత్, గోలివాడ శేఖర్ , నున్న అజయ్ కుమార్, కంది విజయ్ కుమార్, సూరం సంతోష్, గుమ్ముల కిషోర్, శ్రవణ్ కుమార్, రజ్ కుమార్ తోపాటు పలువురు హర్షం వ్యక్తం చేసారు.

# గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానం

**... పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య**

**ఫిబ్రవరి 1, 2025 గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి**

**విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్లను తహసిల్దారులు వెంటనే జారీ చేయాలి**

**మరిన్ని వివరాలకు హెల్ప్ డెస్క్ నెంబర్ 18005985459 ను సంప్రదించాలి**

**గురుకులాల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పై సమీక్ష నిర్వహించిన ఆర్డిఓ**

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి -23 అక్షరం న్యూస్**

గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని , ఫిబ్రవరి 1, 2025 గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య తెలిపారు.గురువారం గౌరవ జిల్లా కలెక్టరు గారి ఆదేశాల క్రమం పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఆర్డిఓ బి. గంగయ్య గురుకులాల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిఆర్డిఓ బి.గంగయ్య మాట్లాడుతూ, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరానికి గురుకుల ప్రవేశాల కొరకు ఎస్సి, ఎస్టీ, బీసీ జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశాల కొరకు, ఎస్సీ ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతులలో ఖాళీల కొరకు, గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఈ లలో 9వ తరగతి ప్రవేశాలు, టి.జి. టి.డబ్ల్యూ.ఆర్.ఈ.ఐ.ఎస్ ఖమ్మం పరిగి ఎస్ఓఈ లలో 8వ తరగతి ప్రవేశాలు, రుక్మాపూర్ సైనిక్ స్కూల్ మల్కాజిగిరి ఫైనాన్స్ స్కూల్స్ లలో ఆరవ తరగతి ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానించి నట్లు తెలిపారు.మన పెద్దపల్లి డివిజన్ పరిధిలోని 11 గురుకులాల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తులు వచ్చే విధంగా పాఠశాలల్లోనే విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆర్డిఓ తెలిపారు. ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన సర్టిఫికెట్లను విద్యార్థులకు దరఖాస్తు చేసుకున్న వెంటనే అందించే విధంగా తహసిల్దారులు పనిచేయాలని సూచించారు.ఆసక్తి గలవారు ఫిబ్రవరి 1 లోపు కుల సర్టిఫికెట్ ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు బర్త్ సర్టిఫికెట్ ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23న ఉంటుందని, వివరాలకు https://tgcet.cgg.gov.in ను పరిశీలించాలని అన్నారు. గురుకులల్లో ప్రవేశాలకు సంబంధించి కలెక్టరేట్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారని, మరిన్ని వివరాలకు హెల్ప్ డెస్క్ నెంబర్ 18005985459 ను సంప్రదించాలని అన్నారు.ఈ సమావేశంలో గురుకులాల జిల్లా ఇంఛార్జి అధికారి, సంబంధిత గురుకులాల ప్రిన్సిపల్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ టి పి సి, ఆర్ ఎఫ్ సి ఎల్ చైతన్య హై స్కూల్ విద్యార్థినులకు షీ టీం పై అవగాహన సదస్సు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం సి.పి ఆదేశాల మేరకు, ఎన్ టి పి సి ఆర్ ఎఫ్ సి ఎల్ లోని శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. షీ టీం ఇంచార్జ్ ఏ ఎస్ ఐ మల్లన్న మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యులు స్నేహలత, మరియు ,ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## 17వ 18వార్డులో ప్రజా పాలన కార్యక్రమం సక్సెస్

### అందరికీ అందుబాటులో ఉంటా కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్



**పెద్దపల్లి టౌన్ జనవరి 23 అక్షరం న్యూస్**

తమ వార్డులో సొంత స్థలం ఉండి ఇందిరమ్మ ఇల్లు కోసం 175 మంది దరఖాస్తు చేసుకుంటే అందులో 138 మందికి లిస్టులో పేరు రావడం జరిగింది అని అన్నారు కొలిపాక శ్రీనివాస్ ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్, 17వ వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని 18వ వార్డు తెనుగువాడకు చెందిన ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు లిస్టులో పేరు రాలేదని ఎవరు ఆందోళన చెందవద్దు రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది కావున ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని ఎవరికి ఏ సమస్య ఉన్న కొలిపాక సంపత్ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా సమస్య పరిష్కారమయ్యేలా అధికారుల దృష్టికి తీసుకు వెళ్తాడని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శౌర్య దివస్ క్విజ్ పోటీ వల్ల విద్యార్థుల్లో దేశభక్తి పెరుగుతుంది

**..... ఎన్టిపిసి ఏజీఎం విజయ్ కుమార్ సిక్దర్**



జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ శౌర్య దివస్ సందర్భంగా కేంద్రీయ విద్యాలయంలో క్విజ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని, విద్యార్థుల్లో నైపుణ్యతను పెంపొందించడానికి క్విజ్ పోటీలు ఎంతో మేలు చేస్తాయని ఎన్ టి పి సి , హెచ్ఆర్, ఏజీఎం బిజోయ్ కుమార్ సిక్ ధర్ అన్నారు. గురువారం ఎన్ టి పి సి కేంద్రీయ విద్యాలయంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని వివిధ పాఠశాలలకు చెందిన10 ,12, వ తరగతుల విద్యార్థులకు జాతీయ నాయకుల జీవిత చరిత్రపై క్విజ్ పోటీలను నిర్వహించారు, ఏజీఎం సిక్ ధర్ మాట్లాడుతూ సిబిఎస్ పరీక్షల సమయంలో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా క్విజ్ పోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కె వి స్కూల్ ప్రిన్సిపాల్ శోభన్ బాబు మాట్లాడుతూ 10 , 12 వ తరగతుల విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన క్విజ్ పోటీలలో స్వాతంత్ర పోరాటం లో పాల్గొన్న ఐదుగురు జాతీయ నాయకుల వీడియో క్లిప్పింగులను విద్యార్థులకు చూపించరానంతరం పోటీలు నిర్వహించామని అన్నారు పోటీలలో ప్రథమ బహుమతి ఎస్ ఎలిజా ,జడ్. పి. హెచ్. ఎస్ ఎన్టిపిసి, ద్వితీయ బహుమతి బి ఏలియన్ గ్లోరీ సెయింట్ క్లెయర్ హై స్కూల్ పి టి ఎస్, తృతీయ బహుమతి ఎం తేజోన్మి అక్షర స్కూల్ కు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. వీరికి 250 నగదు బహుమతులు అతిథుల చేత మీద అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ అధికారులు ప్రవీణ్ కే చౌదరి, ఆదేశ్ కుమార్ పాండే, కె వి స్కూల్ సీనియర్ ఉపాధ్యాయులు సూర్యకుమారి సర్దార్ భాష ఎన్ బ్రహ్మయ్య తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొనగా పారిశ్రామిక ప్రాంతం చేసిన 12 స్కూల్ కు చెందిన సుమారు వందమంది విద్యార్థులు పోటీలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం.

**ఆందోళన వద్దు..హామీ ఇస్తున్నా.**

**కొత్తగా ఇచ్చిన దరఖాస్తుల్లో అర్హులను ఎంపిక చేస్తాం**

**ప్రతిపక్షాల దుష్ప్రచారాలు నమ్మొద్దు.**

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 23 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం బొజన్నపేట, గౌరెడ్డి పేట గ్రామాల్లో గురువారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు అమలు కార్యక్రమంలో గ్రామ సభలకు ముఖ్యఅతిథిగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు హాజరయ్యారుఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ గ్రామసభల్లో ప్రకటించే జాబితాల్లో పేర్లు లేనివారు ఆందోళన చెందవద్దని, తిరిగి కొత్తగా ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తిస్థామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గంలో అర్హులందరికీ, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు అందుతాయని పేర్కొన్నారు. పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. అక్కడక్కడా కొంతమందికి జాబితాల్లో పేర్లు లేవని ఆందోళన చెందుతున్నారని, వారికి అర్హత అంటే ఆయా సంక్షేమ పథకాలు అందించేలా చూసే బాధ్యత నాదేనని భరోసా ఇచ్చారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల లబ్దిదారులను ఎంపిక చేస్తుంటే అక్కడక్కడా కొందరు కావాలనే అనవసర రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం ప్రజలకు భయం అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు ప్రతీ అర్హునికి అందిస్తామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి మియోజక వర్గ ప్రజలు నిశ్చింతగా ఉండాలని ప్రజలకు అండగా సేవకుడిగా ఉంటూ పని చేస్తానని ఎమ్మెల్యే అభయమిచ్చారు. గ్రామ సభల్లో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ప్రజలు అడిగిన సందేహాలను ఎమ్మెల్యే నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో,ఎంపిడిఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాజ్ కుమార్, మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, విండో ఛైర్మన్ నర్సింహా రెడ్డి, రాజేందర్, సుధాకర్ రెడ్డి మహేందర్,మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్, తిరుపతి, రంగు రమేష్, సురేష్ శ్రీనివాస్, సదయ్య,మాజీ సర్పంచ్ శ్రీనివాస్,కొమ్ము కర్ణాకర్,పోసాని మల్లేష్,అభిలాష్, సాగర్, శరత్, మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పంచాయితీ కార్యదర్శులు, ఉద్యోగులు మరియు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విమానయాన బృందం పర్యటన శుభపరిణామం

### సానుకూల నివేదిక అందిస్తారని ఆశిస్తున్నా -విమానాశ్రయం ఏర్పాటుకు గరీబీపేట ప్రాంతం అనుకూలం

### రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ప్రత్యేక ద్రుష్టి సారించాలి

### విమానాశ్రయం అధ్యయన బృందంతో సమావేశమైన ఎమ్మెల్యే: కూనంనేని



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.23/ అక్షరం న్యూస్:**
కొత్తగూడెం ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు చేసేందుకు కావాల్సిన పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు పౌర విమానయాన ప్రతినిధులు కొత్తగూడెంలో పర్యటించడం శుభ పరిణామని, బృందం పర్యటనతో విమానాశ్రయం ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైనట్లేనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గరీబ్ పేట ప్రాంతాల్లో అధ్యయన బృందంతో గురువారం భేటీ ఐన కూనంనేని ఇక్కడి పరిస్థితులను, విమానాశ్రయం ఏర్పాటు ఆవశ్యకతను బృందానికి వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ రామవరం-గరీబ్ పేట ప్రాంతంలో ఉన్న స్థలాన్ని బృందం పరిశీలించింది, సానుకూలమైన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందిస్తారని ఆశిస్తున్నానన్నారు. స్థల సేకరణపై ఎలాంటి వివాదాలు ఉండబోవని, ఈ ప్రాంత ప్రజలు విమానాశ్రయం ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నారన్నారు. పారిశ్రామిక ప్రాంతంగా ఉన్న కొత్తగూడెంకు విమానాశ్రయం ఏర్పాటు చేయాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, సమీపంలోని రాష్ట్రాలకు కూడా కొత్తగూడెం విమానాశ్రయం అనుకూలంగా ఉంటుందని తెలిపారు. విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం ప్రాంతమే కాకుండా, భద్రాద్రి జిల్లా సమగ్రంగా అభివృద్ధి సాదిస్తుందని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, చైర్పర్సన్ సీతాలక్ష్మి, కమిషనర్ శేషాంజన్ స్వామి, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, ధర్మరాజు, సత్యనారాయణాచారి, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, ఫహీమ్, పిడుగు శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, గుత్తుల శ్రీనివాస్ తదితరులు వున్నారు.

# నిరుద్యోగ యువతకు చేరువ అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### టాస్క్ కోర్సుల పై యువతకు అవగాహన కల్పించాలి

### టాస్క్ రీజనల్ సెంటర్ ను ఎక్కువ మంది వినియోగించుకునేలా చర్యలు

### టాస్క్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -23 అక్షరం న్యూస్**
జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ నిరుద్యోగ యువతకు చేరువ అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి లోని ఎంపీడీవో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలేడ్జ్) రీజనల్ సెంటర్ ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ ద్వారా 2 బ్యాచ్ లకు శిక్షణ అందించామని, ప్రస్తుతం 3వ బ్యాచ్ కు ట్రైనింగ్ జరుగుతుందని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా అందించే వివిధ సాఫ్ట్ స్కిల్స్, సాంకేతిక కోర్సులు వివరాలను జిల్లాలోని విద్యార్థులకు, నిరుద్యోగులకు తెలియజేసే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నిరుద్యోగ యువత వద్దకు చేరుకొని అవసరమైన కోర్సులలో శిక్షణ అందించి ఉపాధి కల్పించేందుకు టాస్క్ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా 18 సంవత్సరాల నిండిన యువత శిక్షణ పొందవచ్చని, ఇక్కడ ఇంజనీరింగ్ ఫార్మసీ ,డిగ్రీ, ఐటిఐ ,డిప్లమా వంటి కోర్సులు చదివిన యువతకు అవసరమైన సాఫ్ట్ స్కిల్స్, నైపుణ్య శిక్షణను అందించేందుకు ఈ టాస్క్ సెంటర్ ఉపయోగ పడుతుందని, దీనిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారుఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రీజనల్ హెడ్ కం ట్రెనర్ డాక్టర్ టి కౌసల్య బాయ్ , తదితరులు పాల్గొన్నారు.

# నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు భవనాలను పరిశీలించిన సీపీ

### త్వరితగతికన పనులు పూర్తి చేయాలి

### త్వరలోనే నూతన పోలీస్ స్టేషన్ ల ప్రారంభోత్సవం

### ...: పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్





**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 23 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జోన్ పరిధిలో నూతనంగా మహిళ పోలీస్ స్టేషన్, పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్, పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ఎలిగేడు పోలీస్ స్టేషన్ ల ఏర్పాటు కు ముఖ్యమంత్రి ప్రకటించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం జి ఓ ను కూడా విడుదల చేయడం జరిగింది. దానిలో భాగంగా నూతన పోలీస్ స్టేషన్ ల ఏర్పాటు కు భవనాలు, స్థలాలు గురువారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి, పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., ఇతర అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది.ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ.... పెద్దపల్లి మహిళ పోలీస్ స్టేషన్ కోసం వ్యవసాయ మార్కెట్ లో, పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ కోసం బంధం పల్లి లో ప్రాథమిక పాఠశాల భవనం ప్రతిపదించడం జరిగింది, పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కోసం ఇప్పుడు పోలీస్ స్టేషన్ కొనసాగుతున్న భవనం అదేవిదంగా ఎలిగేడు పోలీస్ స్టేషన్ కోసం పాత ఎం. ఆర్ వో కార్యాలయం లో ఏర్పాటు చేయడం జరుగుతుందని, భవనాలు పోలీస్ స్టేషన్ లకు అనుగుణంగా మార్పులు చేస్తూ, పునరుద్దరణ పనులు చేయడం జరుగుతుంది దానికి సంబందించి పనులు పరిశీలించి అధికారులకు సలహాలు, సూచనలు ఆదేశాలు జారీ చేయడం కోసం సందర్శించడం జరిగింది అని సీపీ గారు తెలిపారు.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ లు లక్ష్మణ్ రావు, జూలపల్లి ఎస్ఐ సనత్ కుమార్, సుల్తానాబాద్ ఎస్ఐ శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ గోపాల దాసుల వారి ఆరాధనోత్సవాలు



**గద్వాల జిల్లా/అయిజ మండలం/జనవరి23/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలో ఉత్తనూర్ గ్రామంలో శ్రీ గోపాల దాసుల వారి ఆరాధన ఉత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. మూడు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలో గోపాల దాసుల వంశస్థులు మూల సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వామివారికి విశేష అభిషేకాలు పూజలు అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ధన్వంతరి హెూమం నిర్వహించి పూర్ణాహుతి కార్యక్రమం సమర్పించారు. శ్రీ గోపాల దాసులు పూజలు నిర్వహించిన సాలగ్రామాలు దేవతా విగ్రహాలను ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చరిత్ర, మహిమలను వివరించారు. ఈ కార్యక్రమంలో గోపాల దాస్, రాఘవేంద్ర దాస్, మోహన్ దాస్, రమేషాచార్, ప్రసన్న చార్, ప్రమోదా చార్, నరేష్ ఆచార్, శ్రీహర్ష,వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

### -అనారోగ్య సమస్యే కారణమని తెలిపిన కుటుంబ సభ్యులు



**గద్వాల జిల్లా/ అయిజ మండలం/జనవరి23/అక్షరం న్యూస్:-**
అయిజ మున్సిపాలిటీ పరిధిలోని పర్దిపూర్ గ్రామానికి చెందిన తిప్పన్న (22) అనే యువకుడు గడ్డి మందు తాగి గురువారం ఆత్మ హత్య చేసుకున్నాడు. శనివారం ఇంట్లో తండ్రి వెంకట్రాముడు తో గొడవపడి పొలం దగ్గరకు వెళ్లి మందు తాగాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు కర్నూలు ఆసుపత్రికి తరలించారు. గురువారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# రామచంద్రు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన శాసనసభ్యులు



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 23.**
రామచంద్రు పార్థివ దేహానికి శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పురపాలక సంఘ పరిధిలోని 13వ వార్డు రామచంద్రాపురంనకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, దళిత సంఘం కుల పెద్ద పుచ్చకాయల రామచంద్రు గురువారం మృతి చెందగా విషయం తెలుసుకున్న శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ వారి గృహానికి వెళ్లి రామచంద్రు పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనముగా నివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. శాసనసభ్యులు వెంటా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు వెంకట్ నాయక్, సీనియర్ నాయకులు కాట భాస్కర్, అంబాల లక్ష్మయ్య, గౌనె శ్యామ్, అజయ్ తదితరులు ఉన్నారు.

# మిరప సాగుపై రైతులకు అవగాహన



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి23/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోమిరప సాగు పై రైతులకు అవగాహన ఐజ మండలం సంగపురం గ్రామంలో బిఎస్ఎఫ్ సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో మిరప పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతు రఘునాథ్ రెడ్డి సాగు చేసిన బిఎస్ఎఫ్ కంపెనీ యూఎస్ 1081 అనే రకం మిరప పంటను స్థానిక రైతులతో కలిసి కంపెనీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కంపెనీ ఎస్ ఓ శివ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బి ఏ ఎస్ ఎఫ్ కంపెనీ సీడ్స్ యూఎస్ 1081 అనే రకం వివిధ తెగుళ్లను తట్టుకుంటుందన్నారు. ఎలాంటి వాతావరణ పరిస్థితులనైనా తట్టుకొని అధిక దిగుబడిని అందిస్తుందన్నారు. ఒక ఎకరానికి సరాసరి దిగుబడి 30 నుంచి 40 కింటాల వరకు దిగుబడి వస్తుందన్నారు. రైతులు బిఏఎస్ఎఫ్ కంపెనీకి చెందిన మిరప విత్తనాలను నాటుకొని అధిక దిగుబడి సాధించవచ్చు అని తెలిపారు. అనంతరం రైతులకు రైతులకు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఎస్ఓ శివ గోవర్ధన్ రెడ్డి,ఆర్ సాయిరాం హైబ్రిడ్ సీడ్స్ అయిజ డీలర్స్ రాజశేఖర్,మరియు భాస్కర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్

### -అయిజ పట్టణ 06 వ వార్డ్ తుప్పత్రాల కౌన్సిలర్ కురువ ఆంజనేయులు మరియు గ్రామస్థులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి23/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోగురువారం నా హైదరాబాద్ లో ఏఐసీసీ కార్యదర్శి, ఛత్తిస్ ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ నివాసంలో టీపీసీసీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి మరియు అయిజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధుకుమార్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు జయన్న ఆధ్వర్యంలో అయిజ పట్టణం 06 వ వార్డ్ (తుప్పత్రాల) కౌన్సిలర్ కుర్వ ఆంజనేయులు మరియు గ్రామస్తులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన,సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ అవుతున్న సందర్భంలో సంపత్ కుమార్ నాయకత్వంలో రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యం అని ఒక ప్రకటనలో వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,శంకర్ గౌడ్,పాండు రంగాడు,రఘు,తుప్పత్రాల గ్రామ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# 15వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### జనవరి 25న సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహణ



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -23 అక్షరం న్యూస్**
నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్ తో 15వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలను సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఓటర్ నమోదు పెంపు, ఎథికల్ ఓటింగ్ పై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తామని, ఈ సంవత్సరం నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్ తో వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. జిల్లాలోని ప్రతి బూత్ స్థాయి అధికారి పోలింగ్ స్టేషన్ పరిధిలో నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ, వృద్ధ ఓటర్ల సన్మానం వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి గ్రామం, వార్డులలో ఓటర్ ప్లేడ్జ్ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో జనవరి 25న ఉదయం 11 గంటలకు జరిగే జిల్లా స్థాయి జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా ఘన నివాళులు..

**డాక్టర్ శీలం పాపారావు**



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 (అక్షరంన్యూస్)

ఖమ్మం : 3 టౌన్ బోసు బొమ్మ సెంటర్ ఏరియాలో ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు శ్రీ "నేతాజీ సుభాష్ చంద్రబోస్" జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘనమైన నివాళులు అర్పించటం జరిగింది . ఈ సందర్భంగా బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ , ఖమ్మం జిల్లా ప్రముఖ వైద్యులు డాక్టర్ . శీలం పాపారావు మాట్లాడుతూ ఆంగ్లేయుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించి బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన గొప్ప జాతీయవాది నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో 1 టౌన్ అధ్యక్షులు గడిల నరేష్ , జిల్లా నాయకులు వీరవెల్లి రాజేష్ , బండ్ల రిగాన్ ప్రతాప్ , 1 టౌన్ నాయకులు పాలెపు రాము , త్రీ టౌన్ నాయకులు అంకటి పాపారావు , జంగిలి రమణ , దార్ల శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

## మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని గ ఖమ్మంలో ఆయన నివాసము నందు వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ గురువారం మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సూతకాని జైపాల్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి శాలువా కప్పారు. అనంతరం మున్సిపాలిటీలో జరుగుతున్న గ్రామసభలు గురించి చైర్మన్ జైపాల్ మంత్రి పొంగులేటికి వివరించారు .ఈ కార్యక్రమంలో బోసు మధు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ..

- **25న సంగారెడ్డిలో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయండి..**
- **సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం.**



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 (అక్షరంన్యూస్)

సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ రాష్ట్ర మహాసభలు జనవరి 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయని, మహాసభల జయప్రదం కొరకు 25వ తేదీన జరుగు బహిరంగ సభ పోస్టర్లను సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ 25వ తేదీన సంగారెడ్డిలో జరుగుతున్న బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బహిరంగ సభలో పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్, బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలపై మహాసభలో అనేక అంశాలు చర్చించి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని, పేదలు కార్మికులు, రైతులు, మహిళలు, విద్యార్థి యువజన హక్కుల కోసం పోరాడుతున్న పార్టీకి ప్రజలు అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరావు, పార్టీ డివిజన్ నాయకులు మచ్చా మణి, దొంతబోయిన నాగేశ్వరావు, బాణాల శ్రీనివాసరావు, కే.నరేంద్ర, చెరుకుపల్లి కుటుంబరావు, బానోత్ బాలాజీ, తోట నాగేశ్వరావు, కొండబోయిన ఉమా, దొడ్డపనేని కృష్ణార్జునరావు, వజ్జా రామారావు, ఏర్పుల రాములు, బోయినపల్లి శ్రీనివాసరావు, తాతా పద్మ, నూకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎలుకలపల్లి గేట్ లో జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎఫ్సీఐ ఎలకలపల్లి గేటుకు చెందిన చిట్టబోయిన నరేష్ గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎన్టిపిసి పోలీసులు తెలిపారు. ఎన్ టి పి సి ఎస్ ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం ఎన్టిపిసి ఎలుకలపల్లి గేటుకు చెందిన చిట్టబోయిన నరేష్ తండ్రి పేరు లింగేష్, 35 సంవత్సరాలు అనే వ్యక్తికి వివాహమై ఇద్దరు కొడుకులు యశ్వంత్ 13 సంవత్సరాలు, రిశ్వంత్ 10 సంవత్సరాలు సంతానం. నరేష్ కి అతని భార్య శ్యామలకి గొడవలు జరగగా ఆమె పిల్లలను తీసుకొని తన తల్లి గారి ఇంటికి వెళ్లి పోయినది. అప్పటినుంచి మృతుడు మద్యానికి బానిసై భార్యాపిల్లలు రావడం లేదని ఆవేదనతో జీవితంపై విరక్తి చెంది అతడు కిరాయికి ఉంటున్న ఇంటిలో గల ఫ్యాన్ కి చీరతో ఉరివేసుకొని చనిపోయినాడు. మృతుడి తల్లి చిట్టబోయిన శంకరమ్మ ఫిర్యాదు మేరకు ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామ సభలు ద్వారా లబ్ధిదారులు ఎంపిక శుభపరిణామం ..

- **వితంతువులు, వికలాంగులు, గుడిసె వాసులకు ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలి**
- **ప్రభుత్వం పై ఒకేసారి భారీ భారం పడ్డని రేషన్ కార్డులు అర్హులైన ప్రతి కుటుంబానికి వెంటనే మంజూరు చేయాలి ...**



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 (అక్షరంన్యూస్)

వైరా:- ప్రజా పాలన గ్రామ సభలు ద్వారా ఇందిరమ్మ ఆత్మీయ భోరసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు ఎంపిక శుభపరిణామం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు సిపిఎం సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం వైరా మండలం విప్పలమడక గ్రామ సభలో మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించాలి అని అన్నారు . రేషన్ కార్డులు ఎంపిక వలన రాష్ట్ర ప్రభుత్వం కు ఒకేసారి భారీ భారం ఉండదు అని రేషన్ కార్డులు లేక అనేకమంది ఫ్రీ కరెంట్, గ్యాస్ సబ్సిడీ, పొందలేక పోతున్నారు అని, పిల్లల చదువులకు, ఆరోగ్య పథకాలు ఇబ్బందులు పడుతున్నారు అని రేషన్ కార్డులు అర్హులైన ప్రతి కుటుంబానికి వెంటనే మంజూరు చేయాలని కోరారు, ఇళ్ల నిర్మాణం కూడా వితంతువులు వికలాంగులు గుడిసె వాసులకు ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు తోట నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ తుమ్మల జాన్ పాపయ్య, బాణాల వెంకట్రావమ్మ, రుద్రాక్షల వెంకటయ్య,కోలా వెంకటేశ్వరరావు, గరిడేపల్లి పుల్లారావు,ఎదుల పుల్లయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మ కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, డిసిసిబి డైరెక్టర్ మల్లిబాబు యాదవ్



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 (అక్షరంన్యూస్)

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్,కీ. శే చిత్తారు శ్రీహరి,విశ్వనాథ్ ల తండ్రిగారైన చిత్తారు హుస్సేన్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి దశదినకర్మ, కార్యక్రమాలలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, పాల్గొని కార్యక్రమం ప్రారంభం నుండి చివరి వరకు వచ్చిన అతిథులకు భోజనాది కార్యక్రమాలుస్వయంగా పర్యవేక్షి%శీ%చారు . ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ

మనకు జన్మనిచ్చి ఈ ప్రపంచంలో వేలు చూపి వెన్ను తట్టి జీవిత పాఠాలు నేర్పి ఈ స్థాయికి తీసుకువచ్చిన కన్న తండ్రి ఋణం తీసుకోవాల్సిన బాధ్యత మనిషి గా పుట్టినందుకు ప్రతి ఒక్కరిపై ఉందని, దానిలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మన సాంప్రదాయమని పేర్కొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మేమున్నామంటూ మనోధైర్యం కల్పించారు. చిత్తారు ఇందుమతి రాష్ట్ర నీటిపారుదల శాఖ సంస్థ చైర్మన్ మువ్వ విజయబాబు డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మద్దినేని స్వర్ణకుమారి ఖమ్మం మార్కెట్ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు, మలీదు వెంకటేశ్వర్లు మలీదు నాగేశ్వరరావు, షేక్ పతే మహమ్మద్ కూరాకుల నాగభూషణం పగడాల నాగరాజు కూరాకుల వల్లరాజు జిల్లా ఓబీసీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, లోడిగ వెంకన్న దుబాకుల శ్రీనివాస్, మేకల నాగేశ్వరరావు బమ్మిడి శ్రీనివాస్, గుమ్మా రోశయ్య బండారి ప్రభాకర్, పొదిలి సతీష్ గంజి సూర్యనారాయణ, కనక బండి విజయలక్ష్మి పల్లెబోయిన శ్రీనివాస్ యాదవ్, హుస్సేన్, పొదిలి తిరుపతిరావు, మొరి మేకల కోటయ్య చేతుల నాగేశ్వరరావు తోడేటి లింగరాజు, కన్నెబోయిన రవి వంశీ సప్పిడి వెంకటేశ్వర్లు వా కదాని శ్రీను చందు మరియు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మిట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయాలి ఏ యం వి. ఐ కవిత



మద్నూర్ /జనవరి 23 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

వాహనదారులు సురక్షితంగా ప్రయాణాలు చేసే విధంగా, ప్రమాదాలు జరగకుండా వాహనదారులకు రోడ్డు రవాణా శాఖ అధికారిణి కవిత (అసిస్టెంట్ మోటార్ వెకిల్ ఇన్స్పెక్టర్ ) వాహనదారులకు అవగాహన కల్పించడం జరుగుతుంది. గురువారం రోజున కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల రాష్ట్ర సరిహద్దు ఆర్టీఓ చెక్ పోస్ట్ వద్ద వాహనదారులకు రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా అవగాన కల్పించడం జరుగుతుంది. అధికారిణి కవిత ద్విచక్ర వాహనదారులకు అపి వారికి హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని కోరారు. హెల్మెట్ పెట్టుకొని సురక్షిత ప్రయాణం చేస్తున్న వాహనదారులకు గులాబీ పువ్వులు ఇచ్చి వారికి గౌరవం తో అభినందించడం జరిగింది. హెల్మెట్ ధరించని వారికి ప్రాణాలు అర చేతులో పెట్టుకొని ప్రయాణం చేయరాదని తెలిపారు. అధిక శాతం ప్రమాదాలు సంబవించినపుడు ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాలలో మృతి చెందటం జరుగుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు ప్రమాదలను అరికట్టడానికి వాహనదారులకు అవగాహన కొరకు రోడ్డు భద్రత వారోత్సవాలు జనవరి 01 నుండి జనవరి 31 తేది వరకు రోడ్డు భద్రత వారోత్సవాలా సందర్భంగా వాహనదారులకు అవగాన కల్పించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తమ వంతు అవగాన ద్వారా జాగృతం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యకంగా వాహననాలు నడుపే వారు మద్యం సేవించి, అతివేగం తో వాహనాలు నడపారాదని తెలిపారు. వాహనదారులు నిదానమే ప్రదానం అనే సామెతకు అనుసరుంచి సురక్షిత ప్రయాణం చేసి కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని రోడ్డు వారోత్సవాలా సందర్భంగా ప్రతి రోజు రోడ్డు రవాణా శాఖ అధికారిణిలు కవిత, రజని అవగాహన కల్పించడం జరుగుతుంది.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా ఇంచార్జిగా నాగరాజు




జఫర్ గడ్,జనవరి23, అక్షరంన్యూస్ :హైదరాబాదులోని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ పాల్గొని, జనగాం జిల్లా ఇంఛార్జిగా ఏలమకంటి నాగరాజు ను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ గ్రామాన సమాచార హక్కుచట్టం గురించి ప్రజలకు, మరి ముఖ్యంగా యువకులకు చట్టాల పరంగా అవగాహన కల్పించి, వారిలో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకునే విధంగా అవగాహన సదస్సు కార్యక్రమాలు నిర్వహిస్తామని అలాగే సమాచారం కోసం దరఖాస్తు పెట్టిన దరఖాస్తుదారుడుకి సరైన సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలనిఅలాగే హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాను సారం సమాచార హక్కు చట్టం కమిషనర్లను వెంటనే నియమించాలని, సమాచార హక్కు చట్టం కమిషనర్ ఆఫీసులో కమిషనర్ లు లేక కొన్ని వేల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి.ప్రజాపాలనలో పారదర్శకత అందించాలంటే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్, వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు గౌసుద్దీన్ మహమ్మద్ షేక్, రాజు, మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాలల్లో సీనియర్ అసిస్టెంట్ లు సమయపాలన పాటించాలి

**సీనియర్ అసిస్టెంట్ లతో జరిగిన నెలవారీ సమీక్షా సమావేశం డిఎం.హెచ్.ఓ :డా భాస్కర్ నాయక్**

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/జనవరి. 23/ అక్షరం న్యూస్బీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని రకాల వైద్యశాలల్లో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ లందరూ తమ తమ పరిధిలోని వైద్యశాలకు సమయానికి వచ్చి విధులు నిర్వహించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా భాస్కర్ నాయక్ సూచించారు. జిల్లాలోని అన్ని వైద్య శాఖల్లో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ లతో జరిగిన నెలవారీ సమీక్షా సమావేశం డిఎం. హెచ్.ఓ పాల్గొని మాట్లాడుతూ హాస్పిటల్ యొక్క ఏస్.ఓ.ఈ లు సమయానికి వైద్య ఆరోగ్య శాఖ అందించాలనీ, హాజరు శాతం తప్పకుండా పాటించాలనీ, ఉద్యోగుల ఆసుపత్రికి సంభందించిన అన్నిరకాల ఖర్చులను బిల్స్ తో సహా జత చేసి వైద్య ఆరోగ్య శాఖ సమర్పించాలనీ సూచించారు. ఈ సమావేశంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.బాలాజీ నాయక్ , సుపరిండేంట్ గుగులోతు సింగోజీ, సీనియర్ అసిస్టెంట్ రతన్ రాజ్, దీపిక, కల్యాణి, ప్రమిద తదితరులు పాల్గొన్నారు.



# పోగు అశోక్‌కు గిడుగు జాతీయ పురస్కారం

కొడకండ్ల,జనవరి23(అక్షరం న్యూస్):

కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు పోగు అశోక్ కు గిడుగు జాతీయ పురస్కారం లభించింది.తెలుగు భాష వ్యవహారిక భాష పితా మహుడు గిడుగు రామ్మూర్తి పంతులు వర్ధంతి వేడుకల సందర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ వారు రెండు తెలుగు రాష్ట్రాలలో వివిధ రంగాలలో అద్భుత ప్రతిభను చూపిన వారికి,వివిధ సేవా కార్యక్రమాలను చేసిన వారికి గిడుగు జాతీయ పురస్కారాలతో సత్కరిస్తారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు పోగు అశోక్ వృత్తి ఉపాధ్యాయ వృత్తి అయినప్పటికీ ప్రవృత్తిగా సైకాలజిస్ట్ మరియు మోటివేషనల్ స్పీకర్ గా తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ద్వారా అనేక ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు,రెసిడెన్షియల్ పాఠశాలలు,ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలు,అదే విధంగా ప్రభుత్వహాస్టల్స్ ను స్వచ్ఛందంగా సందర్శించి అనేక వేల మంది విద్యార్థులకు ఉచితం గా మోటివేషనల్ కౌన్సిలింగ్ శిక్షణా తరగతులను నిర్వహించడం అదేవిధంగా వివిధ సామాజిక మాధ్యమాల్లో ఈటీవీ,హెచ్ ఎంటీవీ,టీ-సాట్ మరియు ఆకాశవాణి-రేడియో ద్వారా విద్యార్థులకు ఉపయోగపడే అనేక అంశాలపై ప్రసంగాలు ఇచ్చినందు లకు గాను విద్యా సేవకు గాను గిడుగు రామమూర్తి




పంతులు జాతీయ పురస్కారం ప్రకటించారని తెలియజేశాడు.ఈ సందర్భంగా బుధవారం రాత్రి హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధా రాణి,గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ అధ్యక్షులు గిడుగు రామ్మూర్తి పంతులు ముని మనవరాలు శ్రీమతి క్రాంతి కృష్ణ, ప్రముఖ అనువాదకురాలు డాక్టర్ విజయలక్ష్మి పండిట్,నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు కళా రత్న డాక్టర్ బిక్కి కృష్ణ, ఐఆర్ఎస్ డాక్టర్ విద్యాధర్ తదితరుల ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు సర్టిఫికెట్ శాలువా మరియు షీల్డ్ అందుకున్నాడు.ఈ సందర్భంగా జాతీయ పురస్కారం పొందిన ఉపాధ్యాయుడు అశోక్ ని కొడకండ్ల మండల పద్మశాలి సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శు లు,స్థానిక ఉపాధ్యాయులు అభినందించారు.

# అన్నీ వర్గాల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

**రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**

ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 (అక్షరంన్యూస్)

ప్రతి పేద కుటుంబానికి సైతం సంక్షేమ పథకాలు అందజేయాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమనీ, తెలంగాణా రాష్ట్రంలోని అన్నీ వర్గాల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం పాల్వంచ మండలం పరిధిలోని కొత్త సూరారం లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో కొత్వాల పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో గతంలోనే లిరైతులకు ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్, సబ్సిడీపై గ్యాస్ పంపిణి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఇప్పుడు మరో నాలుగు పథకాలు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసి, వారికి పథకాలు అందించేలా చర్యలు చేపట్టిందని కొత్వాల అన్నారు. కొత్వాలను



సన్మానించిన రైతులుఈ సందర్భంగా సూరారం గ్రామ రైతులు కొత్వాల ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. విజయభాస్కర్ రెడ్డి, రెవెన్యూ, వ్యవసాయ శాఖ, ఇరిగేషన్ శాఖల అధికారులతో పాటు మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, సొసైటీ డైరెక్టర్ భూక్యా కిషన్, మాజీ ఎంపీటీసీ భూక్యా శంకర్, మాజీ సర్పంచ్ భూక్యా రవీందర్, ఉండేటి శాంతివర్ధన్, తదితరులు పాల్గొన్నారు

# ఎగ్జిక్యూటివ్ మీటింగ్‌లో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్

- **నా గెలుపుకు సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు చీకటి కార్తీక్**
- **సురభి ద్వివేది, సయ్యద్ ఖలీద్, జక్కిడి శివచరణ్ రెడ్డి లకు సన్మానం**

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /జనవరి.23/ అక్షరం న్యూస్‌బీ తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి అధ్యక్షతన బుధవారం ఇందిరా భవన్, గాంధీ భవన్ జరిగిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ లు సురభి ద్వివేది, సయ్యద్ ఖలీద్ లు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన జిల్లా అధ్యక్షులను వారికి జక్కిడి శివచరణ్ రెడ్డి పరిచయం చేశారు. ఈ సంద్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ మాట్లాడుతూ తన గెలుపులో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షపదవిని హెూదాగా





కాకుండా ఒక భాధ్యతగా భావించి రాబోయే రోజుల్లో యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ భలోపేతానికి కృషి చేస్తానని, అదేవిధంగా రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో, ఇతర ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కీలక భూమిక పోషించేలా చూస్తానని, యంగ్ ఇండియా కె బోల్ సీజన్ -5 లో ఎక్కువ మంది యువత తమ స్వరాన్ని వినిపించేలా చేస్తానన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ లు సురభి ద్వివేది మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచిన చీకటి కార్తీక్ ను, ఆయన బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ లు సురభి ద్వివేది, సయ్యద్ ఖలీద్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి లకు భద్రాద్రి రామయ్య సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపిన శాలువాలతో సన్మానించి సీతారాముల ఫోటో, ప్రసాదం అందించారు.

# మువ్వా పుల్లమ్మ కి నివాళులర్పించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ 23 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన మువ్వా పుల్లమ్మ ఇటీవల అనారోగ్యాలతో మృతి చెందారు. గురువారం ఆమె దశదినకర్మ స్వగృహం పాత మిట్టపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అడపా అనిల్ చౌదరి హాజరై, మువ్వా పుల్లమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో

మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు వారాల అజయ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు, రేపు ఖమ్మం నగరంలో పర్యటించనున్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**జనవరి 24న ఖమ్మం నగరం 8వ డివిజన్ లో, జనవరి 25న 15వ డివిజన్ లో పర్యటించనున్న మంత్రి**



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 (అక్షరంన్యూస్)

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు జనవరి 24న, 25న రెండు రోజుల పాటు ఖమ్మం నగరంలో పర్యటించనున్నారు. జనవరి 24న ఉదయం 9-30 గంటలకు గంటలకు ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ బాలాపేటలో బల్లెపల్లి నుండి బాలాపేట వరకు చేపట్టిన రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. జనవరి 25న ఉదయము 11 గంటలకు ఖమ్మం నగరం 15 డివిజన్ అల్లిపురంలో అల్లిపురం నుండి రామకృష్ణాపురం వరకు, అలాగే అల్లిపురం నుండి జంగాల కాలనీ వరకు చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

# ఏనుబురా గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభ నిర్వహణ



మద్నూర్ /జనవరి 23(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

ఉమ్మడి మండలం లోని ఏనుబురా గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు యునుస్ పటేల్ తెలిపారు. గ్రామ సభ కు మండల ఎంపీడీఓ అధికారిణి రాణి, ది. యల్. పీఓ. నాగరాజు, ఎంపీఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ అధ్యక్షతన గ్రామస్థుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు యునుస్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారికి అందించడమే కాంగ్రెస్ పార్టీ నైతిక సిద్ధాంతం అనీ తెలిపారు. ఎమ్మెల్యే కాంతారావు సహకారం తో గ్రామ అభివృద్ధి కి అందరు కలిసి మెలిసి అందరి సహకారం తో ఆదర్శ గ్రామంగా తీర్చుకొదిద్దుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామా అభివృద్ధి కోసం అవసరం అయ్యే ముఖ్యమైన పనులు ఎమ్మెల్యే కాంతారావు దృష్టికి తీసుకోవెళ్లి నిధులు మంజూరు చేస్కోవడం జరుగుతుందని తెలిపారు. చాలా ఏండ్ల నుండి ఎదురు చూస్తున్న నూతన రేషన్ కార్డులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం తో గ్రామస్థులు ప్రజా పాలన ప్రభుత్వం యొక్క కార్యాచరణ కు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థులు కూడా ఎమ్మెల్యే కాంతారావు కు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. గ్రామానికి నూతన రేషన్ కార్డులు మంజూరైనా వారి యొక్క వివరాల జాబితా గ్రామ పంచాయతీ నోటీస్ బోర్డు పై అతికించడం జరిగిందని తెలిపారు. ప్రజా పాలనలో నూతన రేషన్ కార్డులు అప్లయి చేసుకున్న వారి పేర్లు మంజూరు కానీ వారు మరల ఈ గ్రామ సభల ద్వారా ఫారలు నింపి గ్రామ పంచాయతీ సెక్రటేరికి అందించాలని కోరారు. అర్హులైన వారికి కూడా ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ గృహ నిర్మాణాలు కొరకు మంజూరు జాబితా చేసి ఇండ్ల నిర్మాణాల కొరకు 5 లక్షల రూపాయలు మంజూరు చేసి పేద బడుగు బలహీన అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలలో సమానమైనా హక్కులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమం లో యునుస్ పటేల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇబ్రహీం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇస్మాయిల్, షబ్బీర్ పటేల్, నూ పటేల్, అసిఫ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపల్లిలో రసాభాసగా సాగిన గ్రామ సభలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ),జనవరి 23: మండల కేంద్రంతో పాటు మండలంలోని భాంజీపేట, గబ్బెట, మాదారం, ఆశ్వరావుపల్లి, మల్లంపల్లి, మండేలగూడెం గ్రామాల్లో గురువారం జరిగిన ప్రజా పాలన గ్రామ సభలు రసాభాసగా ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మారజోడు రాంబాబు మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ వ థకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిమ్మ ఇళ్లు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జాబితాలో పేర్లు లేని వారు ఎలాంటి అందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని. అర్హులైన వారందరూ మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చునని స్పష్టం చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఆఫీసర్లు శ్రీనివాస్ రెడ్డి, గీత, ఎఇవోలు కల్పన, కళ్యాణి, పంచాయతీ కార్యదర్శులు కవిత, నర్మెట శ్రీలత, నరేష్, అక్తరు ఆర్ఎఐ శ్రీనివాస్, బాషుమియా, మహేందర్ రెడ్డి, తూముకుంట్ల మల్లారెడ్డి, సత్యనారయణ, రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# వేగంగా కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి

**ఉర్దూ ఘర్ షాధిఖానలో ఉర్దూ లైబ్రరీ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే : కూనంనేని**



భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/ జనవరి.23/ అక్షరం న్యూస్‌బీ వేగంగా కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధిపనులు జరుగుతున్నాయని కొత్తగూడెం మ్మెల్యే, సిపిఐ రాష్ట్రా కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం కొత్తగూడెం ఉర్దూ ఘర్ పై అంతస్తులో నిర్మించిన ఉర్దూ లైబ్రరీ హాల్ ను మ్మెల్యే కూనంనేని సాంబశివరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉర్దూ ఘర్ అభివృద్ధి కోసం సి.ఏస్.ఆర్ నిధుల్లో నుంచి రూ.20 లక్షలు మంజూరు అయ్యానని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు . ఈ కార్ర్యమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ,ఉర్దూ ఘర్ అధ్యక్షులు నయీమ్ ఖురేషి, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సితాలక్ష్మి ,మున్సిపల్ కమీషనర్ శేషంజనేయ స్వామి, 22 వ వార్డ్ కౌన్సిలర్ జయంతి మాసూద్ , మాజీ కౌన్సిలర్ మాసూద్ , సెక్రటరీ మొహమ్మద్ షరీఫ్, జావీద్, అభిద్ హుస్సేన్, 22 వ వార్డ్ సభ్యులు, ముస్లిం మత పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసులు పశువుల కొమ్ములు మెడకు రేడియం స్టిక్కర్లు



పెద్దపల్లి టౌన్ జనవరి 23 అక్షరం న్యూస్

రోడ్డు ప్రమాదాల్లో పశువులు తరచుగా ప్రమాదలకు గురి కావడం అదేవిధంగా వాహనదారులు కూడా ప్రమాదాల బారిన పడడం జరుగుతుంది ఇట్టి సమస్య కొంతవరకు పరిష్కారం కోసం రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్ద పల్లి పట్టణంలో పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలో తిరుగుతున్న పశువులను వాహనదారులను రోడ్డు ప్రమాదాల బారి నుంచి రక్షించేందుకు వాటి కొమ్ములు, మెడకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ నివాస ప్రాంతాల్లో రోడ్డు మీద మనుషులు,వాహనాలతోపాటు పశువులు కూడా స్వేచ్ఛగా తిరుగుతూనే ఉంటాయి. పగలైతే ఫర్వాలేదు రాత్రిళ్లు వాహనదారులకు, పశువులకు ఒకోసారి ప్రాణాల మీదకు తెస్తోంది. పశువులను తప్పించుకోబోయిన వాహనాలకు యాక్సిడెంట్లు అవుతున్నాయి. ఆ ప్రమాదాల్లో వాహనదారులకు, కొన్నిసార్లు పశువులకు కూడా తీవ్ర గాయాలవుతున్నాయి. కావున ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో పశువుల మెడలకు చుట్టేటంత రేడియం స్టిక్కర్ లను వీధిలో తిరుగుతున్న పశువుల మెడలో వేయడం జరిగింది అని ఇక రాత్రిళ్లు అవి రోడ్ల మీద తిరిగినా సరే,దూరం నుంచే వాహనదారులకు వాటి ఆనవాలు తెలుస్తుంది కాబట్టి ప్రమాదాలు జరగకుండా ఉండే అవకాశం ఉంటుందని తెలిపారు

# ప్రభుత్వ పాఠశాలలో బోరు మోటర్ వేయించిన మాజీ ఎంపిటిసి



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 23 అక్షరం న్యూస్: మండలంలోని మీర్జంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత కొన్ని రోజులుగా చేతి పంపు చెడిపోయి విద్యార్థులకు నీటి సమస్య ఉండడంతో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో కలెక్టర్ నిధుల నుండి గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి పోశాల సదానందం బోరు మోటర్ పనులను ప్రారంభించారు ఈకార్యక్రమంలో ఉయ్యాల రమేష్, బొడ్డుపెల్లి మల్లేష్, మూల సంధిఫ్, చల్ల సతీష్, పులి రవి, శ్రీకాంత్, మామిడి సాగర్, ఓకేష్ తదితరులు పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ నాయకుల పై జరిగిన దాడికి నిరసనగా ర్యాలీ నిర్వహించిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 23 /అక్షరం న్యూస్ : బుధవారం నాడు గాంధీభవన్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుల పై జరిగిన దాడికి నిరసనగా భద్రాచలంలో ర్యాలీ నిర్వహించిన భద్రాచలం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు. బ్రిడ్జి సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి దళిత యువజన నాయకుడు పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు. బాధితులకు అండగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర అటవీ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ డిసిసి అధ్యక్షులు వీరయ్య.ఈ విషయంపై ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ఫోన్లో సమాచారం ఇచ్చి దాడికి పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలని కోరడం జరిగింది. దాడి జరిగిన విషయంపై పూర్తి సమాచారం తీసుకొని తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు.

# మరో వెబ్‌సిరిస్‌లో సమంత



తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదిం చుకున్న భామల్లో ఒకరు సమంత. సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. సమంత క్రిస్మస్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం యూఎస్ టూర్‌లో ఉన్న విషయం తెలిసిందే. యూఎస్‌లో తన వర్కవుట్ సెషన్‌తోపాటు ఇతర కార్యకలాపాల గురించి అప్‌డేట్స్‌ను నెట్టింట షేర్ చేసుకుంది. అయితే సామ్ తన లాంగ్ ట్రిప్ వెకేషన్ ముగించుకొని ఇండియాకు తిరిగొచ్చేసింది. బుధవారం చెన్నై, ముంబైలో జరిగిన ఈవెంట్స్‌లో పాల్గొన్నది. చెన్నైలోని సత్యభామ యూనివర్సిటీలో వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ కోసం చెన్నై సూపర్ చాంప్స్ జెర్సీని లాంచ్ చేసింది. ఈవెంట్ ముగిసిన తర్వాత ముంబైకి పయనమైంది. మళ్లీ చాలా కాలం తర్వాత తన కొత్త వెబ్ సిరీస్ వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది. ఇప్పుడీ అప్‌డేట్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు సామ్ అభిమానులు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు.

# ఫలించిన ఎంపీ రఘురాం రెడ్డి కృషి..



### కొత్తగూడెంలో విమానాశ్రయానికి ఓకే..

సానుకూలంగా స్పందించిన ఎయిర్ పోర్ట్ ప్రత్యేక నిపుణుల బృందం..

ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 (అక్షరంన్యూస్)

కొత్తగూడెం: పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు చేయాలని.. తొలి నుంచీ ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి.. విశేష కృషి చేయగా అది సాకారం కాబోతోంది. ఢిల్లీ నుంచి వచ్చిన ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ ) ఉన్నతాధికారుల ప్రత్యేక పర్యవేక్షణ బృందం సర్వే అనంతరం.. ఇక్కడ విమానాశ్రయం ఏర్పాటుకు అంతా అనుకూలంగా ఉందని ప్రకటించారు.

### ఎంపీ విశేష కృషి..

గతేడాది జూలైలోనే లోక్ సభ లో 377 నిబంధన కింద ఈ అంశాన్ని లేవనెత్తారు. దీనికి కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ.. సానుకూలంగా లిఖితపూర్వక సమాధానమిచ్చారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఎంపీల బృందంతో కేంద్ర మంత్రిని కలిశారు. ఇక్కడ సర్వే జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.36 లక్షలు కేటాయింపజేశారు.ఏఏఐ అధికారులు, కలెక్టర్ తో కలిసి భూములు పరిశీలించిన ఎంపీ.. విమానాశ్రయం ఏర్పాటు కోసం కేటాయించనున్న సుజాతనగర్, చుంచుపల్లి, కొత్తగూడెం మండలాల్లోని భూములను ఖమ్మం ఎంపీ రామసహాయ రఘురాంరెడ్డి.. కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఏఏఐ ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. 950 ఎకరాల భూమి అందుబాటులో ఉందని, ఎలాంటి అభ్యంతరాలు లేకుండా పూర్తి సహకారం అందిస్తామని ఎంపీ సూచించారు. ప్రగతిశీల, పారిశ్రామిక అభివృద్ధికి మేలు చేసే ప్రాజెక్టుగా నిలిచి, ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని అన్నారు.

### కలెక్టరేట్ లో సమీక్ష..పవర్ పాయింట్ ప్రజెంటేషన్..

సర్వే అనంతరం.. కొత్తగూడెంలోని కలెక్టరేట్ లో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, కలెక్టర్ జితేష్ వి పాటి ల్, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజెంటేషన్ ద్వారా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యాటక ప్రాంతాల గురించి వివరించారు. సింగరేణి, కేటీపీఎస్, స్పాంజ్ ఐరన్, హెవీ వాటర్ ప్లాంట్.. తదితర ప్రతిష్టాత్మక కేంద్ర ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు ఉన్నాయని, దక్షిణ అయోధ్య భద్రాచలం పుణ్యక్షేత్రానికి వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని వివరించారు. ఇక్కడి సానుకూల అంశాలను ఎంపీ రఘురాం రెడ్డి కూడా ప్రత్యేకంగా గుర్తు చేశారు.

### ఢిల్లీ నుంచి తుది నివేదిక ఇస్తాం..

కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు.. ఇక్కడి భౌగోళిక పరిస్థితి పూర్తి అనుకూలంగా ఉందని ఎయిర్ పోర్ట్ అథారిటీ ప్రత్యేక సర్వే పర్యవేక్షణ బృందం ప్రకటించింది.

గత పది సంవత్సరాల వాతావరణ పరిస్థితులను క్రోడీకరిస్తామన్నారు. ఏ ఏ ఐ ఉన్నతాధికారులు, సాంకేతిక నిపుణులు, తెలంగాణ ఏవియేషన్ కార్పొరేషన్ అధికారులు, ఇక్కడ తాము నిర్వహించిన సర్వే పూర్తి వివరాలను ఢిల్లీ లో కేంద్ర ప్రభుత్వానికి అందజేసి.. వీలైనంత త్వరలో విమానాశ్రయ పనులకు శ్రీకారం చుట్టేలా.. తుది నివేదిక విడుదల చేస్తామని ఎంపీ, కలెక్టర్ కు వివరించారు. అనంతరం ఈ బృందాన్ని ఎంపీ, కలెక్టర్ సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ఆళ్ల మురళి, యువజన నేత చీకోటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులతో సంబంధం లేకుండా వ్యవసాయ కూలీలందరికీ "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం"అమలు చేయాలి..

- సొంత స్థలం లేని పేదలకు స్థలం ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలి.
- ఇప్పటికే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించిన వారికి సౌకర్యాలు కల్పించాలి.
- అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలి.
- సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ డిమాండ్.




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జనవరి 23/ అక్షరం న్యూస్ : ఉపాధి హామీ పనులతో సంబంధం లేకుండా వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని, ఇంటి స్థలం లేనివారికి స్థలం కేటాయించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, భద్రాచలం పట్టణంలో హడావుడిగా కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కు సౌకర్యాలు కల్పించాలని, అర్హులుగా ప్రకటించిన వారందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఈరోజు జరిగిన గ్రామసభలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ డిమాండ్ చేయడం జరిగింది. ఈరోజు భద్రాచలం పట్టణంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధికారులను, స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకటరావును ఈ అంశాలపై సమాధానం చెప్పాలని ప్రశ్నించడం జరిగింది. భద్రాచలం పట్టణంలో సుమారు 2000 మంది వ్యవసాయ పనులకు పురుషోత్తపట్నం తూర్పాక రెడ్డిపాలెం గ్రామాలలోని పంట పొలాలకు కూలి పనులు చేయడం కోసం వెళుతున్నారని వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి పనులు చేయడానికి భద్రాచలం పట్టణంలో స్థలమే లేకపోవడంతో ఉపాధి పనులు చూపించలేని పరిస్థితి ఏర్పడిందని అందుకోసం ఉపాధి పనులతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని అన్నారు. సొంత స్థలం లేని పేదలకు స్థలం కేటాయించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో హడావుడిగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించారని అక్కడ మంచినీళ్లు కరెంటు డ్రైను రోడ్లు ఎటువంటి సౌకర్యాలు లేవని, వెంటనే అక్కడ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈరోజు గ్రామ సభలో అర్హులుగా గుర్తించిన వారి పేర్లు మాత్రమే ప్రకటించారని వారందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 80,000 జనాభా గలిగిన భద్రాచలం పట్టణంలో ఒకే కేంద్రంలో గ్రామసభ జరపడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని వార్డులు వారిగా గ్రామసభ జరిపి ఉండాల్సింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు ఏ రత్నం, యస్ డి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 64 అమలును నిలిపివేయాలి

- జిల్లా కలెక్టర్ జీవో ప్రకారమే వేతనాలు చెల్లించాలి
- సిఐటియుజిల్లాకార్యదర్శిఎ.జె రమేష్




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జనవరి 23 /అక్షరం న్యూస్ : డైలీ వేజ్, కాంటినెంట్ ,పార్ట్ టైం వర్కర్లకు వేతనాలు నిర్ణయిస్తూ 2021 జూన్ 15వ తేదీన బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఆర్థిక శాఖ విడుదల చేసిన జీవో నెంబర్ 64 అమలును నిలిపివేయాలని, ఇప్పుడు చెల్లిస్తున్న విధంగానే గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకు జిల్లా కలెక్టర్ కనీస వేతనాల సర్కులర్ (గెజిట్) ప్రకారం యధావిధిగా వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.జె రమేష్ , గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి డిమాండ్ చేశారు. భద్రాచలం సిఐటియు కార్యాలయంలో జరిగిన యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచవలసిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా 2021లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 64 ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయటం గిరిజన కార్మికులకు ద్రోహం చేయటమే అవుతుందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ఇప్పుడు నెలకు 26 010రూపాయల వేతనం పొందుతున్న డైలీ వేజ్ వర్కర్ జీవో నెంబర్ 64 అమలు చేస్తే జీతం నెలకు 11,700కు తగ్గిపోతుంది. అంటే ఒక్క నెలకు 14310 రూపాయలు నష్టపోతాడు. మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్ నెలకు 5270/- రూపాయలు , నాన్ మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న వర్కర్ నెలకు 4530/- రూపాయలు జీతాన్ని నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు పెంచుతాము, పర్మినెంట్ చేస్తాము అని హామీఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలు పెంచడం మాటను పక్కనపెట్టి వస్తున్న జీతాన్ని సగానికి పైగా తగ్గించడం దుర్మార్గమని అన్నారు. ఈ అన్యాయాన్ని డైలీ వేజ్ వర్కర్లు అందరం ఐక్యంగా ఎదిరించి పోరాడాలి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ సర్కులర్ ప్రకారమే జీతాలు అమలు చేయాలని సిఐటియు ఇచ్చే పోరాటపు పిలుపుల్లో డైలీ వేజ్ వర్కర్లు భాగస్వాములు కావాలని కోరారు. డైలీ వేజ్ వర్కర్ల ల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24వ తేదీన హైదరాబాద్ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ధర్నాతోటి ప్రభుత్వం జీవో 64 అమలును నిలిపివేయకపోతే నిరవధిక సమ్మెకు కార్మికుల సిద్ధంగా ఉండాలని కోరారు. సమావేశానికి యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్ అధ్యక్ష వహించగా నాయకులు పాయం ముత్తయ్య మంగమ్మ కౌసల్య ముసలయ్య పాపారావు కనపరాజు నాగమణి ముసలయ్య పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిత్రోదయం

## నేను మనీని బ్లాక్‌లో తీసుకోను : వెంకటేష్



2025 సంక్రాంతి కానుకగా వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా మొదటి వారం రోజుల్లో రూ.230 కోట్ల వసూళ్లు రాబట్టింది. కేవలం తెలుగులో విడుదల అయ్యి ఈ స్థాయి వసూళ్లు సాధించడం రికార్డ్‌గా చెప్పుకోవచ్చు. తెలుగులో మాత్రమే విడుదల అయ్యి పాన్ ఇండియా సినిమాల రేంజ్‌లో వసూళ్లు సాధిస్తున్న ఈ సినిమాకి సక్సెస్ మీట్‌ను ఏర్పాటు చేశారు. దిల్ రాజు ఐటీ రైట్స్ జరుగుతున్న కారణంగా ఈ మీడియా సమావేశంకు హాజరు కాలేదు. హీరోయిన్స్ ఇద్దరూ మొన్నటి వరకు హైదరాబాద్‌లో ఉండి వెళ్లి పోయారు. దాంతో ఈ సక్సెస్ మీట్‌లో హీరో వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి, సంగీత దర్శకుడు భీమ్స్ పాలు పాల్గొన్నారు. సినిమా సక్సెస్ నేపథ్యంలో మీడియాతో తమ అనుభవాలను, సంతోషాన్ని పంచుకున్నారు. ఆ సమయంలో రిపోర్టర్స్ పలు ప్రశ్నలను వీరిని అడిగారు. వెంకటేష్ గారితో ఒక రిపోర్టర్... ఐటీ రైడ్స్ గురించి నిర్మాతలతో మాట్లాడిన సమయంలో హీరోలు కనుక తమ పారితోషికంను మొత్తం వైట్ తీసుకుంటే ఏ నిర్మాత బ్లాక్ మనీ ఇవ్వాల్సిన అవసరం లేదు అంటున్నారు.. దీనిపై మీ అభిప్రాయం ఏంటని ప్రశ్నించారు. అందుకు వెంకటేష్ స్పందిస్తూ.. ఇతర హీరోల విషయం తనకు తెలియదు కానీ, తాను మాత్రం ఫుల్ వైట్. తీసుకునేది కొంచమే, ఎక్కువ తీసుకోను.. అదీ ఆఫీస్ వాళ్లు తీసుకుంటారు అన్నారు. తాను పారితోషికం ఎక్కువ తీసుకోనని, తీసుకునే కొంత మొత్తాన్ని పూర్తిగా వైట్ మనీగా తీసుకుంటానని వెంకటేష్ క్లియర్‌గా చెప్పుకొచ్చారు. ఈమధ్య కాలంలో యంగ్ స్టార్ హీరోలు వందల కోట్ల పారితోషికాలు అందుకుంటున్న కారణంగా వారు కొంత మొత్తాన్ని బ్లాక్ మనీగా తీసుకుంటారనే టాక్ ఉంది.

## ఇంకా హార్డ్‌వర్క్ చేయి

### డైరెక్టర్ రవిపూడికి చిరంజీవి సలహా



సినిమాకు బ్లాక్ బస్టర్ సక్సెస్ దక్కడంతో దర్శకుడు అనిల్ రావిపూడి పోస్ట్ రిలీజ్ ప్రమోషన్స్‌తోనూ దూసుకు పోతున్నారు. సినిమా విడుదల తర్వాత వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో అనిల్ రావిపూడి మాట్లాడుతూ సినిమా కోసం తాను అనుకున్న నటీనటులను, సాంకేతిక నిపుణులను తీసుకున్నాను. ఎక్కడా రాజీ పడాల్సిన అవసరం రాలేదని అన్నారు. నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ గారు తనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చారని, బడ్జెట్ విషయంలో తాను అనుకున్న దానికి వారు ఓకే చెప్పారని అన్నారు. నిర్మాతలు తనపై చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ వారు ఎన్నో గొప్ప విజయాలను అందుకున్నారు, నాపై వారు చూపించే అభిమానంతో అలా మాట్లాడారని చెప్పుకొచ్చారు.

అనిల్ రావిపూడి తదుపరి సినిమాను మెగాస్టార్ చిరంజీవితో చేయబోతున్న విషయం తెల్సిందే. కనుక సంక్రాంతికి వస్తున్నాం సినిమాపై మెగాస్టార్ రియాక్షన్ ఏమై ఉంటుంది అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి ఆ విషయమై స్పందిస్తూ... చిరంజీవి గారు ఊర్లో లేరు. ఆయన సినిమా రిజల్ట్ గురించి తెలిసి నాకు మెసేజ్ చేశారు. చాలా సంతోషంగా ఉంది, మన సినిమాకు ఇంకా ఎక్కువ హార్డ్ వర్క్ చేయి అని చెప్పారు. సినిమా చూసి ఉంటే తప్పకుండా ఫోన్ చేసి మరిన్ని విషయాలను ఆయన చెప్పేవారు. ఈ సినిమా ఫలితంతో ఆయన చాలా సంతోషంగా ఉన్నారని అనిల్ రావిపూడి పేర్కొన్నారు.

# ఏంటి బెదిరిస్తున్నారా..?



## అభిమానులపై అనుపమ అసహనం

సోషల్ మీడియాలో సెలబ్రిటీల మీద నెటిజన్లు చేసే కామెంట్లు ఎలా ఉంటాయో అందరికీ తెలిసిందే. ఇక బయట హీరోయిన్లు కనిపిస్తే కొంత మంది ఆకతాయిలు హద్దులు దాటుతుంటారు. ఇక హీరో హీరోయిన్లు బయటకు వచ్చే ముందే టైట్ సెక్యూరిటీతో వస్తుంటారు. అందుకే ఈ బౌన్సర్ల కల్చర్ కూడా ఎక్కువగా పెరిగింది. అభిమానం పేరుతో కొంత మంది ఆకతాయిలు చేసే చేష్టలు హద్దులు దాటుతుంటాయి. తాజాగా అనుపమ సింపుల్‌గా ఎంట్రీ ఇచ్చే ప్రయత్నం చేసింది. ఇక అనుపమ పరదా మూవీతో త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనుపమ సింపుల్‌గా ఎలాంటి బంధోబస్తు లేకుండా వచ్చేసింది. ఇలా సినిమాలో వాడిన వాహనంతో అనుపమ ని ని వా లో ని గెటప్‌తోనే ఎంట్రీ ఇచ్చింది. దీంతో అనుపమని అభిమానులు చుట్టు ముట్టేశారు. దీంతో వాహనం ఎక్కువ వేగంగా ముందుకు వెళ్లలేకపోయింది. దీంతో అనుపమను ఫోటోలు తీసుకోవడం, సెల్ఫీలు తీసుకోవడం, హాయ్ చెప్పండి.. బాయ్ చెప్పండి అంటూ ఇలా అభిమానులు ఇష్టమొచ్చినట్టుగా ప్రవర్తిస్తూ వచ్చారు. దీంతో అనుపమ నవ్వుతూనే వారి మీద అసహనం వ్యక్తం చేసింది. ఏంటి? బెదిరిస్తున్నారా? హాయ్ చెప్పు.. బాయ్ చెప్పు.. అని బెదిరిస్తున్నారా? అంటూ అనుపమ తన కోపాన్ని ఆపుకుంటూనే నవ్వుతూ కౌంటర్లు వేసింది.



ప్రస్తుతం అనుపమ వీడియో అయితే నెట్టింట్లో బాగానే ట్రెండ్ అవుతోంది. అనుపమకు హిట్లు వచ్చినా, ఫ్లాపు వచ్చినా కూడా గ్రాఫ్ పెరగడం లేదు.. తగ్గడం లేదు. ఎప్పుడూ అదే గ్రాఫ్‌ను మెయింటైన్ చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. కార్తికేయ 2, 18 పేజీస్ అంటూ మంచి హిట్లు వచ్చాయి. అయినా కూడా అనుపమకు అనుకున్న రేంజ్‌లో మళ్లీ సినిమాలు పడలేదు. ఆమె కూడా చాలా సెలెక్టివ్‌గా స్క్రిప్ట్‌లను ఎంచుకుంటు న్నట్టుగా కనిపిస్తోంది. అందుకే ఈ పరదా మూవీని ఏరికోరి మరీ చేసింది. సుబ్బు పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుందని అనుపమ పరదా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో చెప్పిన మాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# క్రీడోదయం

# టీ20ల్లో అర్షదీప్ ఆల్‌టైమ్ రికార్డ్?

టీమ్ఇండియా యంగ్ పేసర్ అర్షదీప్ సింగ్ కెరీర్?లో అద్భుత రికార్డ్ సృష్టించాడు. టీ20ల్లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్?గా ఘనత సాధించాడు. కోల్?కతా ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఇంగ్లాండ్?తో జరుగుతున్న తొలి టీ20లో అర్షదీప్ ఈ రికార్డు సాధించాడు. 2.5 ఓవర్ వద్ద బెన్ డకెట్?ను పెవిలియన్ పంపిన అర్షదీప్ ఈ మైలురాయి అందుకున్నాడు. ఈ క్రమంలో స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ (96 వికెట్లు)ను అధిగమించాడు. ప్రస్తుతం అర్షదీప్ 61 మ్యాచ్?ల్లో 97 వికెట్లు నేలకూల్చాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 132 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ జాస్ బట్లర్ (68 పరుగులు, 44 బంతుల్లో) ఒక్కడే హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. మిగతా బ్యాటర్లంతా భారత బౌలర్ల ముందు నిలవలేకపోయారు. ఫిల్ సాల్ట్ (0), బెన్ డకెట్ (4), లివింగ్?స్టోన్ (0), జకొబ్ బెతేల్ (7) జిమ్మి ఓవెటన్ (7) వరుసగా విఫలమయ్యారు. తొలుత అర్షదీప్ సింగ్ వికెట్ల వేట ప్రారంభించగా, తర్వాత వరుణ్ చక్రవర్తి బ్రేక్ ఇచ్చాడు. ఇన్నింగ్స్ మూడో ఓవర్?కే రెండు వికెట్లు కోల్పోయినా, ఇంగ్లాండ్ దూకుడుగా ఆడింది. ఈ క్రమంలో 7 ఓవర్లకే జట్టు స్కోర్ 60 దాటింది. ఇక ఎనిమిదో ఓవర్లో వరుణ్, హ్యారీ బ్రూక్ (17 పరుగులు), లివింగ్ స్టన్ (0)ను క్లీన్ బౌల్డ్ చేసి ఇంగ్లాండ్?ను దెబ్బ కొట్టాడు. ఆ తర్వాచ అక్షర్ లైన్?లోకి వచ్చాడు. ఇలా టీమ్ఇండియా కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి ప్రత్యర్థిని స్వల్ప స్కోర్?కే పరిమితం చేసింది. వరుణ్?కు 3 వికెట్లు దక్కగా, అర్షదీప్ , హార్దిక్ పాండ్య , అక్షర్ పటేల్ తలో 2 వికెట్లు పడగొట్టారు.

భారత్ తరఫున టీ20ల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్లు

అర్షదీప్ సింగ్ – 97 వికెట్లు (61 మ్యాచ్?లు)

యుజ్వేంద్ర చాహల్ – 96 వికెట్లు (80 మ్యాచ్?లు)

భువనేశ్వర్ కుమార్– 90 వికెట్లు (87 మ్యాచ్?లు)

జస్ప్రీత్ బుమ్రా – 89 వికెట్లు (70 మ్యాచ్?లు)

హార్దిక్ పాండ్య – 89 వికెట్లు (110 మ్యాచ్?లు)

# షమీని పక్కనపెట్టడం జట్టు మేనేజ్‌మెంట్ నిర్ణయం

### అభిషేక్ శర్మ కీలక వ్యాఖ్యలు

ఇంగ్లండ్‌తో జరిగిన మొదటి టీ20 మ్యాచ్‌లో మహ్మద్ షమీని టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో చేర్చలేదు. దీని కారణంగా అతని ఫిట్‌నెస్‌పై మరోసారి ప్రశ్నలు తలెత్తాయి. నిజానికి, గాయం కారణంగా, షమీ వన్డే వరల్డ్ కప్ ఫైనల్ 2023 నుంచి అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. గత సంవత్సరం, అతను బెంగాల్ కోసం దేశీయ క్రికెట్‌లో తిరిగి మైదానంలోకి వచ్చాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20, వన్డే సిరీస్‌లతో పాటు, బీసీసీఐ కూడా అతన్ని ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో ఎంపిక చేసింది. కోల్‌కతా వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో షమీ ప్లేయింగ్ ఎలెవన్‌లో ఆడడం ఖాయంగా కనిపించింది. కానీ అది జరగలేదు. టాస్ సమయానికి భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్లేయింగ్ ఎలెవన్‌ని వెల్లడించిన వెంటనే, షమీ గైర్హాజరు కావడం అందరినీ ఆశ్చర్యపరిచింది. షమీ గాయాన్ని బీసీసీఐ దాచిపెడుతోందని కొందరు అభిమానులు ప్రశ్నల వర్షం కురిపించారు. భారత క్రికెటర్



శ్రీవత్స గోస్వామి కూడా షమీ తొలి మ్యాచ్ ఆడలేదని, అతను ఇంకా 100 శాతం ఫిట్‌గా లేడనడానికి నిదర్శనమని చెప్పుకొచ్చాడు. ఇప్పుడు తొలి టీ20లో షమీ ఆడకపోవడానికి గల కారణాన్ని అభిషేక్ శర్మ చెప్పుకొచ్చాడు అభిషేక్ 34 బంతుల్లో 79 పరుగులతో విన్నింగ్ నాక్‌తో తొలి మ్యాచ్‌లో భారత్ ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో అభిషేక్, షమీని ప్లేయింగ్ ఎలెవన్‌లో ఎంపిక చేయకపోవడానికి గల కారణాన్ని వివరిస్తూ– ఇది జట్టు మేనేజ్‌మెంట్ నిర్ణయమని నేను భావిస్తున్నాను. పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అలా చేశారని నేను భావిస్తున్నాను' అంటూ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లిష్ జట్టు 20 ఓవర్లలో 132 పరుగులకు ఆలౌటైంది. వరుణ్ చక్రవర్తి 4 ఓవర్లలో 23 పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. కాగా, అర్ష్‌దీప్ సింగ్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ తలా రెండు విజయాలు సాధించారు. రవి బిష్ణోయ్ 4 ఓవర్లలో 22 పరుగులు ఇచ్చాడు. కానీ అతను ప్రభావం చూపలేకపోయాడు. 133 పరుగుల లక్ష్యాన్ని 12.5 ఓవర్లలో టీమిండియా 34 బంతుల్లో 79 పరుగులు చేయగా, సంజూ శాంసన్ 20 బంతుల్లో 26 పరుగులు, తిలక్ వర్మ 19 పరుగులు చేశారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609